

భిక్కనూరులో మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న దృశ్యం



పాఠశాల వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థులు, పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు

పీఈటీని వెనక్కి రప్పించాలి

● చిన్నమల్లారెడ్డిలో విద్యార్థుల నిరసన

కామారెడ్డి టౌన్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్నమల్లారెడ్డి గ్రామంలో డిప్యూటేషన్‌పై పంపిన పీఈటీని వెనక్కి రప్పించాలని గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సోమవారం నిరసన తెలిపారు. వీరికి పూర్వవిద్యార్థుల కమిటి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండేళ్లుగా తమకు పీఈటీ ఉపాధ్యాయుడు లేడని తెలిపారు. ఇక్కడ పనిచేసే శివరాం అనే పీఈటీని హైదరాబాద్‌కు డిప్యూటేషన్‌పై పంపారని తెలిపారు. వేతనం ఇక్కడ తీసుకుంటూ పనిమాత్రం హైదరాబాద్‌లో చేయడం ఎంటని ప్రశ్నించారు. ఇక్కడ విద్యార్థులకు వ్యాయమ ఉపాధ్యాయుడు ఉన్నట్లు రిజిస్టర్‌లో ఉందని కాని వ్యక్తి మాత్రం కనిపించడం లేదని తెలిపారు. కలెక్టర్, డీఈవోలను కలిసి విన్నవించిన ఎలాంటి ఫలితం లేదని ఆరోపించారు. విద్యార్థులకు శారీరక, మానసిక ఆరోగ్యానికి పీఈటీని తిరిగి రప్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

డీజేలకు అనుమతి లేదు : ఏఎస్పీ

రాజంపేట, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): వినాయక ఉత్సవాలలో డీజేలకు అనుమతి లేదని ఏఎస్పీ చైతన్యరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన శాంతి కమిటి సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వినాయక ఉత్సవాలను శాంతియుతంగా చేసుకోవాలని, నిమజ్జన సమయంలో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలని, దర్శనం కోసం వచ్చే మహిళలు, పిల్లల పట్ల జాగ్రత్తలు వహించాలని తెలిపారు. అన్నదానం నిర్వహిస్తే పోలీసులకు సమాచారం అందించాలని భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని సూచించారు. ఇందులో భిక్కనూరు సీఐ సంపత్, ఎస్‌ఐ దత్తాద్రి గౌడ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్యశ్రీకి.. బకాయిల భారం!

కామారెడ్డి, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే ఉద్దేశంతో తీసుకువచ్చిన ఆరోగ్యశ్రీ పథకానికి బకాయిల భారం అడ్డంగా మారింది. నెలల తరబడి ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో నెట్‌వర్క్ పరిధిలోని ప్రైవేట్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ సేవలు అందించేందుకు వెనకడుగు వేస్తున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆరోగ్యశ్రీ పథకాన్ని సమగ్రంగా నిర్వహించకపోవడంతో లబ్ధిదారులు వినియోగించుకోలేక పోతున్నారు. జిల్లాలో ఈ పథకం పలు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండగా గత కొంతకాలం గా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆయా ఆసుపత్రులకు నిధులు విడుదల కావడం లేదు. దీంతో భారీగా చెల్లింపులు నిలిచిపోవడంతో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయాలని నిర్ణయించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రులకు నిధులు రాకపోవడంతో రోగులకు అందాల్సిన సేవలపై ఆ ప్రభావం పడుతుంది. అంతేకాకుండా ఆయా నిధులు అందితే ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధితో పాటు రోగులకు సదుపాయాలు కల్పించే అవకాశం ఉంటుంది.

- జిల్లాలో ఆరోగ్యశ్రీ పథకం బకాయిలు రూ.10 కోట్లకు పైగానే..
- నెట్‌వర్క్ పరిధిలో 3 ప్రైవేట్ ఆసుపత్రులు
- అందులో కామారెడ్డి, బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రులు కూడా..
- ప్రభుత్వ ఆసుపత్రులకు అందని నిధులు
- 31 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తాం అంటున్న ప్రైవేట్ ఆసుపత్రులు

సేవలు పెంచినా.. బిల్లులు ఏవీ?!

ఉమ్మడి రాష్ట్రంలో తెల్లరేషన్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఉచితంగా వైద్యసేవలు అందించేలా ఆరోగ్యశ్రీ పథకాన్ని 2008లో అందుబాటులోకి తీసుకువచ్చారు. జిల్లాలో మొత్తం 2.34 రేషన్‌కార్డులు ఉండగా.. వీరందరూ ఈ పథకానికి అర్హులు. గతంలో రేషన్‌కార్డులు కలిగిన కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల లోపు వైద్యం పొందే అవకాశం ఉండేది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచింది. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 1835 రకాల వ్యాధులకు చికిత్సలు అందిస్తున్నారు. అయితే గత ఆరు నెలలుగా ప్రైవేట్ ఆసుపత్రులకు చెల్లింపులు జరగడం లేదు. ఆందోళన బాట పట్టినప్పటికీ.. కంటి తుడుపుగా కొంత చెల్లించడం ఆ తర్వాత పట్టించుకోకపోవడం పరపాటిగా మారింది. ఆరునెలలకు పైగా సర్జరీలకు సంబంధించి బకాయిలు పెరుకపోవడంతో నెట్‌వర్క్ ఆసుపత్రుల నిర్వహణ కష్టంగా మారిందని సిబ్బందికి జీతాలు కూడా చెల్లించలేకపోతున్నామని చెబుతున్నారు. దీంతో ఈనెల 31వ తేదీ అర్ధరాత్రి నుంచి జిల్లాలోఓని ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ పథకం సేవలు నిలిచి పోనున్నాయి. కామారెడ్డి జిల్లాలో ఆరోగ్యశ్రీ బకాయిలు సుమారు రూ.10 కోట్లకు పైగా బకాయిలు ఉంటాయని ఆసుపత్రుల యాజమాన్యాలు పేర్కొంటున్నాయి.



ఐదు ఆస్పత్రుల్లో సేవలు

జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో ఆరోగ్యశ్రీ సేవలు ఐదు ఆస్పత్రులలో కొనసాగుతున్నాయి. బకాయిలు చెల్లించాలని ప్యాకేజీలు పునర్ సమీక్షించాలనే డిమాండ్‌తో నెట్‌వర్క్ ఆసుపత్రుల అసోసియేషన్ ఈనెల 31 అర్ధరాత్రి నుంచి సేవలను నిలిపివేయాలని నిర్ణయించింది. జిల్లాలో ఐదు ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలకు అనుమతి ఉంది. భారీగా బకాయిలు పేరుకపోవడంతో ఆరోగ్యశ్రీ పథకంతో పాటు ఉద్యోగుల ఆరోగ్యపథకం, జర్నలిస్ట్ ఆరోగ్య పథకం కింద సేవలు బంద్ కానున్నాయి. సుమారు రూ.10 కోట్లకు పైగా బకాయిలు ఉండడంతో నిర్వహణ తమ వల్ల కావడం లేదని ప్రభుత్వం క్రమంతప్పకుండా బకాయిలు చెల్లించాలని, ప్యాకేజీ ధరలను పెంచాలని యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి. జిల్లాలో మూడు ప్రైవేట్ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలు అందుతుండగా వీటి పరిధిలో సుమారు రూ.5 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయని కామారెడ్డి, బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రులలోను ఆరోగ్యశ్రీ అమలు అవుతుంది. ఈ ఆసుపత్రులలో సుమారు రూ.5 కోట్ల వరకు చెల్లింపులు రావాల్సి ఉంది. ఈ బకాయిలు రాకపోవడంతో ఆసుపత్రులలో కార్యాలయ నిర్వహణ, మౌలిక సదుపాయా ల కల్పనకు ప్రభుత్వం నుంచి నిధులు విడుదలకాక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఒక్కొసారి ఆరోగ్యశ్రీ రోగులకు మందులు ప్రైవేట్ నుంచి కొనుగోలుచేయాల్సి వస్తుంది. పెండింగ్ ఆరోగ్యశ్రీ నిదులు విడుదలయితే ఆసుపత్రి నిర్వహణ అయిన సక్రమంగా జరుగుతుందని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

మట్టి ప్రతిమల పంపిణీ అభినందనీయం : ఎస్సై

భిక్కనూరు, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): ఉచితంగా వెయ్యి మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం అభినందనీయమని ఎస్సై ఆంజనేయులు అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద భారతీ ఫౌండేషన్ నిర్వహకుడు అడ్వకేట్ లింగాల రాజాబాబుగౌడ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఎస్సై మాట్లాడుతూ ప్రతిఒక్కరు మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించుకుని పూజించాలని అన్నారు. ఇందులో లింబాద్రి, సిద్దాగౌడ్, మల్లేషం, అశోక్, నాగరాజు, గౌడసంఘం ప్రతినిధులు, వ్యాపారులు, నాయకులు పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డుల పంపిణీ

మాచారెడ్డి, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్ష్మీరావులపల్లి, అక్కాపూర్ గ్రామంలో లబ్దిదారులకు కొత్త రేషన్‌కార్డులను సోమవారం గ్రామ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రేషన్‌కార్డులు అందుకున్న లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలలో భాగంగా రేషన్‌కార్డుల పంపిణీ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రామాల నాయకులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడి రాజీనామా

కామారెడ్డి టౌన్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు ముదిరాజ్ సోమవారం రాజీనామా చేసినట్లు తెలిపారు. తనపై నమ్మకంతో పదవి అందించిన పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పార్టీలో కష్టపడి పని చేసిన వారికి, జెండా మోసి, కేసులు, జైలు పాలైన వారిని పట్టించుకోకుండా.. పక్క పార్టీ నుంచి వచ్చిన వారిని ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుండడంతో మనస్థాపానికి గురై ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. తన రాజీనామాను ఆమోదించాల్సిందిగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డికి లేఖను పంపినట్లు తెలిపారు.

మహిళలు, చిన్నారులకు అండగా భరోసా కేంద్రం

● ఎస్పీ రాజేష్‌చంద్ర

కామారెడ్డి టౌన్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): మహిళలు, చిన్నారులకు భరోసా కేంద్రం అండగా నిలుస్తుందని ఎస్‌పీ రాజేష్‌చంద్ర అన్నారు. సోమవారం ఫోక్సోకేసులలో బాధితులైన ఇద్దరికి ఆర్థిక సాయం చెక్కులను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బాధిత మహిళలు, చిన్నారులకు న్యాయం,భద్రత,మనోధైర్యం కల్పించే లక్ష్యంతో భరోసా కేంద్రం విశ్వసనీయంగా సేవలందిస్తుందని తెలిపారు.ఆర్థిక సాయం ద్వారా బాధితులు పునరావాసం ప్రారంభించగలరని ఆశీస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పీ నర్సింహరెడ్డి, భరోసా సెంటర్ కోఆర్డినేటర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

హత్యకేసులో ముగ్గురు నిందితులకు జైలు

బిచ్కుంద మండలంలోని ఖత్‌గావ్ గ్రామంలో 2021 ఫిబ్రవరి 24 న కుర్ల చౌరాస్తా వద్ద పాత కక్షల కారణంగా పసుపుల చందుపై హత్యయత్నంచేసిన కేసులో అదే గ్రామానికి చెందిన రాథోడ్ శంకర్, మారుతి,పవర్ గణేష్‌లకు న్యాయమూర్తి సుమలత 3 జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధించినట్లు ఎస్‌పీ రాజేష్‌చంద్ర తెలిపారు.ఈ కేసును దర్యాప్తు జరిపిన ఎప్పటి సీఐ సాయన్న, సత్యనారాయణ,సిబ్బందిని అభినందిస్తున్నట్లు ఎస్‌పీ తెలిపారు.

పాఠశాల విద్యార్థులకు క్విజ్

కామారెడ్డి టౌన్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పాఠశాల విద్యార్థులకు యూత్ ఫెస్ట్‌లో భాగంగా జిల్లా స్థాయి క్విజ్ పోటీలు సోమవారం నిర్వహించారు. జిల్లాలోని 8 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 9,10 వ తరగతి విద్యార్థులకు హెచ్‌ఐవీ ఎయిడ్స్, టీబీపై పోటీలు నిర్వహించామని జిల్లా ఎయిడ్స్ నివారణసంస్థ మేనేజర్ సుధాకర్‌తెలిపారు. క్విజ్ పోటీలలో మొదటి బహుమతి జడ్పీహెచ్‌ఎస్ హనుమాన్ మందిర్ విద్యార్థి అక్షయ్‌కుమార్,గౌస్‌కు, ద్వితీయ బహుమతి జడ్పీహెచ్‌ఎస్ దేవునిపల్లి పాఠశాలకు చెందిన మీనాక్షి, మేఘనలకు రావడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసీటీసీ కౌన్సిలర్ నాగరాజు, ప్రతినిధులు జ్యోతి, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులను పూజించి..
పర్యావరణ రక్షణకు పాటు పడదాం

● కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్
● కలెక్టరేట్‌లో మట్టి ప్రతిమలపై పోస్టర్ల ఆవిష్కరణ
● గణేష్ విగ్రహాల పంపిణీ

కామారెడ్డి టౌన్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): మట్టి వినాయకులను పూజించి... పర్యావరణ పరిరక్షణకు పాటు పడదామని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో మట్టిగణేష్ విగ్రహాలపై పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరణతో పాటు మట్టి వినాయకుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యవరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతుల కంటే మట్టి గణపతుల వినియోగం సమాజానికి మేలు చేస్తుందని తెలిపారు. అంతేకాకుండా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన వినాయకులను నీటి వనరులలో నిమజ్జనం చేసినప్పుడు నీరు కలుషితమై అందులో నివసించే ప్రాణులకు హాని కలుగుతుందని తెలిపారు. ఆ నీటిని వినియోగించే మనుషులకు, పశువులకు ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర్‌నాయక్, టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి, డీడబ్ల్యూసీబ్ల్యూవో రఫీక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 92 దరఖాస్తులు రాక

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించి శనివారంలోగా అందించాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన ప్రజావాణిలో 92 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలకు ఎంతో విశ్వాసం ఉందని అందుకు తగ్గట్టు వివిధ శాఖలకు అందిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు క్షుణంగా పరిశీలించి పరిష్కారం చూపాలని తెలిపారు. కాగా ఆశ కార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు అందించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్‌లు కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. పని భద్రత, ఆరోగ్యబీమా, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, తదితర వాటిని అందించాలని కోరారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరచాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. స్థానిక సమస్యలు, పారిశుధ్య నిర్వహణపై, పాఠశాలలు, గురుకులాలు, సాంఘిక సంక్షేమ హాస్టల్‌ల సమస్యలపై దృష్టి సారించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్ చందర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

వినాయక శోభాయాత్ర రూట్ పరిశీలన

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వినాయక శోభాయాత్ర రూట్‌మ్యాప్‌ను కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఎస్‌పీ రాజేష్‌చంద్రతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణంలోని ప్రధాన చౌరస్తాలతో పాటు టెక్రియాల్‌చెరువు వరకు స్వయంగా వెళ్లి భద్రత, సౌకర్యాల నిర్వహణపై ఎస్‌పీ, మున్సిపల్ అధికారులతో చర్చించారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు ఎదురుకాకుండా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌పీ చైతన్య రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, శానిటరి ఇన్స్‌పెక్టర్ పర్వేజ్, పట్టణ, రూరల్ సీఐలు తదితరులు పాల్గొన్నారు.



శోభాయాత్రరూట్‌మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, అధికారులు



ఆర్చరీ క్రీడలనుప్రారంభిస్తున్న దృశ్యం

దోమకొండలో ఆర్చరీ పోటీలు

దోమకొండ, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని దోమకొండ కోటలో ఆర్చరీ పోటీలను నిర్వహించడం జరిగిందని కోచ్ ప్రతాప్‌దాస్, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తిరుమల గౌడ్, కోట మేనేజర్ బాబ్జి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రికర్వ్ విభాగంలో మొదటి స్థానంలో ఇందు, రెండవ స్థానంలో వర్షిణి, ఇండియన్ రౌండ్ బాలుర విభాగంగా మొదటి స్థానం రెహాన్, రెండవ స్థానంలో డి.అకుల్, బాలికల విభాగంలో మొదటి స్థానం ప్రీతి, రెండవ స్థానంలో సహస్ర, సబ్ జూనియర్ బాలికల విభాగంలో మొదటిస్థానంలో శ్రీజ, రెండవ స్థానంలో వకులదేవి నిలిచినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు.

మధ్యాహ్నభోజనం వికటించి విద్యార్థులకు అస్వస్థత

బిచ్కుంద, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని షెట్లూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నభోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. పాఠశాలలోని మొత్తం 28 మంది విద్యార్థులు హాజరవగా మధ్యాహ్నం భోజనం చేసిన అరగంట తర్వాత కడుపు నొప్పితో బాధపడుతూ దాదాపు 20 మంది విద్యార్థులు వాంతులు చేసుకున్నారు. దీంతో పాఠశాల ఉపాధ్యాయురాలు స్వప్న ఎంఈవో, తహసీల్దార్‌లకు సమాచారం అందించారు. వెంటనే అంబులెన్స్‌లో బిచ్కుంద ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయాన్ని తెలుసుకున్న సబ్‌కలెక్టర్ కిరణ్మయి ఆసుపత్రికి చేరుకుని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. పాఠశాలలో విద్యార్థులకు మిషన్ భగీరథ ద్వారా సరాఫరా అయ్యే కలుషిత నీటివల్లే వాంతులు,విరోచనలు జరిగినట్లు గ్రామస్తులు ఆరోపించారు. కాగా, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. మండల తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో గోపాల్, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై మోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

పెద్దమల్లారెడ్డి విండో ఎదుట పాస్ బుక్కులు, చెప్పులు, ఇటుకలతో రైతుల క్యూ

భిక్కనూరు, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): యూరియా కోసం రైతులు పెద్ద ఎత్తున పాస్ బుక్కులు, చెప్పులు, ఇటుకలతో రైతుల క్యూ కట్టిన సంఘటన మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలోని విండో కార్యాలయం ఎదుట సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే.. పెద్దమల్లారెడ్డి విండోకు యూరియా స్టాక్ వస్తుందని విండో పరిధిలోని పెద్దమల్లారెడ్డి, కంచర్ల, అయ్యవారిపల్లి, ఇసన్నపల్లి, బాగిర్తిపల్లి, మల్లుపల్లి గ్రామాల రైతులు విండోకు తెల్లవారు జామునే చేరుకుని విండో ఎదుట పాస్ బుక్కులు, చెప్పులు, ఇటుకలను క్యూలో పెట్టారు. విండో తెరిచిన సిబ్బంది ఈ రోజు యూరియా రావడం లేదని చెప్పినా వారు వినిపించుకోలేదు. ఈ మేరకు రైతులు మాట్లాడుతూ యూరియా కోసం గత రెండు రోజులుగా విండో చుట్టూ తిరుగుతున్నామని, తమకు యూరియా అందించాలని డిమాండ్ చేశారు. దీంతో అక్కడికి చేరుకున్న విండో చైర్మన్ రాజాగౌడ్, సీఈవో మోహన్‌గౌడ్ మాట్లాడుతూ వ్యాగెన్‌లోనే యూరియా స్టాక్ లేదని, 40మెట్రిక్ టన్నుల యూరియాకు డబ్బులు కట్టడం జరిగిందని, పుకార్లు నమ్మి రైతులు ఇబ్బందులు పడొద్దని కోరారు. యూరియా వస్తే తామే గ్రామాల్లో సమాచారం అందజేస్తామని తెలిపారు. దింతో రైతులు ఒక్కొక్కరుగా అక్కడి నుండి రైతులు వెళ్లిపోయారు. కాగా మండలంలోని విండోల్లో యూరియా స్టాక్ లేకపోవడంతో మండల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి యూరియా కొరతను తీర్చాలని రైతులు వేడుకుంటున్నారు.

రామారెడ్డిలో బారులు తీరిన రైతులు

రామారెడ్డి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకోసం కృషి చేయాలని కామారెడ్డి జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల రైతులు కోరుతున్నారు. రామారెడ్డి మండల కేంద్రంలో ఫర్టిలైజర్ సెంటర్ వద్ద యూరియా కోసం రైతులు బారులు తీరారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పెద్ద ఎత్తున లైన్ కట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

ముగిసిన పదోన్నతుల ప్రక్రియ

● ఎస్ఏలకు జీహెచ్‌ఎంలుగా పదోన్నతి ● జిల్లాకు చెందిన దాదాపు 8 మంది, 16 మంది ఇతర జిల్లాల ఎస్ఏలకు అవకాశం ● ఎస్జీటీలకు స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి ● జిల్లాలో 165 మంది ఎస్జీటీలకు అవకాశం ● సోమవారం సాయంత్రం నుంచి ఎస్ఏ వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ● అర్ధరాత్రి వరకు కొనసాగిన ప్రక్రియ ● నేడు పదోన్నతుల లిస్ట్ వెలువడే అవకాశం

కామారెడ్డిటౌన్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోన్నతులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో జిల్లా విద్యా శాఖ అందుకు తగ్గట్లుగా ప్రణాళిక సిద్ధంచేసింది. దీంతో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్లకు ప్రమోషన్‌ల ప్రక్రియ ముగిసింది. జిల్లాలో దాదాపు ఎనిమిది మంది ఎస్ఏ(స్కూల్ అసిస్టెంట్)లకు, ఇతర జిల్లాల నుంచి వచ్చిన 16 మందికి జీహెచ్‌ఎంలు(గెజిటెడ్ హెడ్ మాస్టర్‌లు)గా ప్రమోషన్‌లు పొందారు. సోమవారం సాయంత్రం జిల్లాలోని దాదాపు 165 మంది ఎస్జీటీలు ఎస్ఏలుగా ప్రమోషన్‌లు పొందేందుకు వెబ్ ఆప్షన్‌లు పెట్టారు.అయితే వెబ్ ఆప్షన్‌ల సమయంలో సర్వర్ ఇబ్బంది పెట్టడంతో పలువురు ఉపాధ్యాయులు ఆందోళన చెందారు. సమయం ఎక్కువగా తీసుకున్న వెబ్ ఆప్షన్‌లు ఇచ్చి ప్రమోషన్ ప్రక్రియను పూర్తి చేశారు.



జిల్లా కేంద్రంలో ఎస్ఏ ప్రమోషన్ కోసం వెబ్ ఆప్షన్‌లు పెడుతున్న ఎస్జీటీలు

అర్ధరాత్రి వరకు వెబ్‌ఆప్షన్‌ల ప్రక్రియ

గత సంవత్సరం జూన్‌లో రాష్ట్ర ప్రభుత్వం మొదటి సారి బదిలీలు, పదోన్నతులకు అవకాశం కల్పించింది. ఈయేడు మరోమారు పదోన్నతులు కల్పించడంతో ఉపాధ్యాయుల్లో ఒకింత ఆనందం నెలకొంది. పదోన్నతుల కౌన్సెలింగ్ ప్రక్రియ ఆగస్టు 1నుంచి మొత్తం 10 రోజుల వ్యవధిలో పూర్తికావాల్సి ఉండగా కోర్టు కేసు నేపథ్యంలో కొద్దిమేర సమయం పట్టిన తిరిగి ప్రక్రియ మొదలైంది. జిల్లాలోని దాదాపు 24 మంది ఎస్ఏ లు, 165 మంది ఎస్జీటీలు ప్రమోషన్ ప్రక్రియ ముగిసింది. మల్టిజోన్-1లో 16 జిల్లాలు ఉండగా ఇందులో సీనియార్టీ ప్రకారం జీహెచ్‌ఎంలుగా పదోన్నతులు లభించాయి. ఎస్జీటీలకు ఈ పదోన్నతులలో అవకాశం లభించింది. సాయంత్రం 6 గంటల నుంచి మొదలైన ప్రమోషన్‌ల ప్రక్రియ అర్ధరాత్రి వరకు కొనసాగింది. మంగళవారం పదోన్నతుల లిస్ట్ వెలువడే అవకాశం ఉన్నట్లు జిల్లా విద్యాశాఖాధికారులు తెలిపారు.

బీఆర్ఎస్ సిద్ధాంతానికి కట్టుబడి ఉంటా

- కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన విజయ భారతి
- ఆలూర్ నుంచి పెద్ద ఎత్తున తరలిన కార్యకర్తలు



కేటీఆర్, జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న విజయభారతి

ఆలూర్ , ఆగస్టు25 (ఆంధ్రజ్యోతి): దివంగత నాయకుడు ఆలూర్ గంగా రెడ్డి కుమార్తె విజయ భారతి బీజేపీకి రాజీనామా చేసి కేటీఆర్ సమక్షంలో హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలూర్ మండల బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ తీసి హైదరాబాద్ చేరుకొని బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

కరాటే పోటీలలో మూడు బంగారు పతాకాలు



గోల్డ్ మెడల్ అందజేస్తున్న దృశ్యం

నవీపేట,ఆగస్టు25(ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మారం(ఏ)కు చెందిన సూర హర్షవర్ధన్ అనే విద్యార్థి కరాటే పోటీలలో మూడు బంగారు పతాకాలు సాధించాడు. ఈ నెల 24న చైన్నైలో జరిగిన 4వ షూరిటో చాంపియన్ షిప్ నేషనల్ లెవెల్ కరాటే అండ్ కుబుడో టోర్నమెంట్ 2025 పోటీలలో పాల్గొన్న హర్షవర్ధన్ ఈ పతాకాలను సాధించాడు. ఈ పోటీలను ఒకినావా షూరిటో కరాటే అండ్ కుబుడో అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించారు. హర్షవర్ధన్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. కరాటే పోటీలలో మూడు బంగారు పతాకాలు సాధించిన హర్షవర్ధన్‌ను ధర్మారం(ఏ) గ్రామస్థులు అభినందించారు.

క్రైం సమాచారం

ప్రమాదవశాత్తు కాలువలో పడి వ్యక్తి మృతి

బాన్సువాడటౌన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు కాల్వలో పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన బాన్సువాడలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం డబుల్‌బెడ్‌రూం కాలనీ నివాసుడైన గులాం జిలానీ (47) బాన్సువాడ పట్టణలంఓని ఓ బార్లో పనిచేసి రాత్రి సమయంలో ఇంటికి వెళ్లేవాడు. ప్రతీరోజు లాగే ఈ నెల 22న ఉదయం 10 గంటలకు పనికోసం తిరిగి ఇంటికి వెళ్లలేదు. అప్పటినుండి అతని కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం వెతికారు. కానీ అతని జాడ తెలియలేదు. కాగా 25న ఉదయం ప్రెస్ కాలనీలో గల మోరీలో గులాం జిలానీ చనిపోయి ఉన్నాడని కాలనీవాసులు తెలిపారు. తాగిన మైకంలో నడుచుకుంటూ ఇంటికి వస్తూ మార్గమధ్యలో ప్రమాదవశాత్తు మోరీలో పడిపోయి నీటిలో ఊపిరి ఆడక చనిపోయాడని భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

సుంకెట్‌లో విషాదఛాయలు

మోర్తాడ్ , ఆగస్టు25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుంకెట్ గ్రామానికి చెందిన పోతు నరేందర్ ఆర్మూర్‌లో హత్యకు గురయ్యాడని తెలిసి గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. గ్రామంలో మెడికల్ నిర్వహించే నరేందర్ కు ప్రజల్లో మంచి పేరుంది. హత్యకు గురయ్యాడని సోమవారం తెలియడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన బుధవారం సాయంత్రం మోర్తాడ్ బస్టాండ్ పార్కింగ్‌లో సైకిల్ మోటర్‌ను పెట్టి వెళ్లాడని మాత్రం తెలిసింది. తిరిగి రాకపోవడంతో రెండు రోజులు వేచి చూసి కుటుంబ సభ్యులు మోర్తాడ్ పోలీస్ స్టేషన్‌లో అదృశ్యమయ్యాడని ఫిర్యాదు చేశారు. బుధవారం వెళ్లిన నరేందర్ గురువారం ఉదయం ఆర్మూర్‌లోని ఒక ఇంటి నుండి ఇద్దరు వ్యక్తులు నరేందర్ మృతదేహాన్ని బట్టలో మూటకట్టి బైక్‌పై తీసుకెళ్లినట్లు సీసీ కెమెరా ద్వారా పోలీస్‌లు గుర్తించినట్లు సమాచారం. కిడ్నాప్ చేసి చంపారా, అతని వద్ద ఉన్న బంగారు పేరు , ఉంగరం, డబ్బుల కోసం హత్య చేశారా తెలియాల్సి ఉంది. సోమవారం సుంకెట్‌లో జరిగిన అంత్యక్రియల్లో ఊరుఊరంత పాల్గొన్నారు. ఎక్కడ చూసిన ఆయన గురించే చర్చించుకోవడం కనిపించింది.

విద్యుదాఘాతంతో రైతు మృతి


శీనివాస్(ఫైల్)

నసురుల్లాబాద్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): నస్రులాబాద్ మండలంలోని నెమలి గ్రామానికి చెందిన బొబ్బిలి శ్రీనివాస్ (37)సంవత్సరాలు సోమవారం తనపొలంలో కరెంట్ షాక్‌తో మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది.ఎస్సై రాఘవేంద్ర తెలిపిన కథనం ప్రకారం..ఉదయంపొలానికిమం దు చల్లడానికి వెళ్లి, బోర్ వేసే సమయంలో అకస్మాత్తుగా విద్యుదాఘాతం తగిలిఅక్కడికక్కడే మృతిచెందడంజరి గింద న్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించి, కుటుంబ సభ్యుల ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసు కుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.

పశువుల కొట్టం దగ్ధం

- ఏడు పశువులు సజీవ దహనం


దగ్ధమైన పశువుల కొట్టం

బీర్కూర్,ఆగస్టు25(ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో వెంకట్‌రావు అనే రైతుకు తన ఇంటి సమీపంలో రేకుల షెడ్డు ఉంది.దీన్ని పశువుల కోసం వాడుకుంటున్నాడు. ఇదిలా ఉండగా సోమవారం తెల్లవారు జామున విద్యుత్ ఘాతంతో నిప్పంటుకుని పశువుల కొట్టం పూర్తిగా దగ్ధం అయ్యింది. ఈ ఘటనలో మూడు గేదెలు, రెండు ఆవులు, రెండు లేగ దూడలు సజీవ దహనమయ్యాయి. సోమవారం తెల్లవారు జామున పశువుల కొట్టంలో విద్యుత్ తీగలను ఎలుకలు కొరకడం వల్ల మంటలు వ్యాపించాయని కొట్టంలో ఉన్న కట్టెలకు నిప్పు అంటుకుని దీంతో కొట్టం పూర్తిగా దగ్ధం అయ్యిందని బాధితుడు తెలిపారు. మంటలను ఆర్ప డానికి ప్రయత్నించినా షెడ్డు పూర్తిగా దగ్ధం అయ్యిందని, గేదెలు, ఆవులు, లేగ దూడలను కాపాడలేకపోయామని అన్నారు. అనంతరం ఆర్ఐ విజయ్ కుమార్, పశు వైద్యాధికారి మారుతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీన్‌లు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పంచనామా నిర్వహించారు. ఈ ఘటనలో 9 లక్షల మేరా ఆస్తి నష్టం వాటిల్లిందని వారు తెలిపారు.

దాడి కేసులో ఇద్దరిపై కేసు నమోదు

కోటగిరి,ఆగస్టు25(ఆంధ్రజ్యోతి): పోతంగల్ మండలంలోని కొల్లూర్ గ్రామానికి చెందిన ప్రశాంత్, లక్ష్మణ్ అనే వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు కోటగిరి ఎస్సై సునీల్ తెలిపారు. కొల్లూర్ గ్రామానికి చెందిన నాగనాథ్, అతని తమ్ముడు లక్ష్మణ్ అనే వ్యక్తి పొలంగట్టు విషయంలో గొడవలు ఉన్నాయి. నాగనాథ్ సోమవారం పొలానికి వెళ్లగా నాగనాథ్ తమ్ముడి కొడుకులు ప్రశాంత్, వైభవ్ గొడవ పడ్డారు.ప్రశాంత్, లక్ష్మణ్ అనే తండ్రి కొడుకులు నాగనాథ్‌పై కర్రతో దాడి చేశారు. ఈ ఘటనలో నాగనాథ్ తలకు గాలయాలయ్యాయి. నాగనాథ్ తనయుడు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రేషన్ డీలర్ల కమీషన్ ఇప్పించాలని వినతి


భీమ్‌గల్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న రేషన్ డీలర్లు

వేల్పూర్/రుద్రూరు/భీమ్‌గల్,ఆగస్టు25 (ఆంధ్రజ్యోతి): తమకు గత ఐదు నెలలుగా ప్రభుత్వం ద్వారా రావాల్సిన కమీషన్ డబ్బులు ఇప్పించాలంటు సోమవారం వేల్పూర్ మండల గ్రామాల రేషన్ డీలర్లు తహసీల్దార్ శ్రీనివాస్, డీటీ శ్రీకాం త్‌లకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం ఆదేశాల ప్రకారం గత ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు లబ్ధిదారులకు రేషన్ బియ్యం అందజేసినప్పటికి తమకు ఇప్పటి వరకు కమీషన్ డబ్బులు రాలేవన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం వేరువేరుగా కమీషన్ విడుదల చేయడం వల న తాము చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని డీల ర్లు పేర్కొన్నారు. గతంలో రెండు ప్రభుత్వాలకు సంబం దించి ఒకేసారి కమీషన్ విడుదల చేసిన విధంగానే ప్రస్తుతం కూడా పాత పద్ధతిలో కమీషన్ విడుదల చేయాలని వారు వినతి పత్ర ద్వారా పేర్కొన్నారు. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు రేషన్ డీలర్ల కమీషన్ ఇప్పించాలంటూ రుద్రూర్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహసీల్దార్ సురేందర్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు రాములు, ఎండీ సాజిద్, వేద వ్యాస్, నాగయ్య, సీహెచ్ శంకర్, నరేష్, ఎం.శంకర్ పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్లకు అందాల్సిన పాత బకాయిలను ప్రభుత్వం వెంటనే అందించాలని భీమ్‌గల్ మండల రేషన్ డీలర్ల సంఘం నాయకులు బుచ్చయ్య, దైడి మురళిలు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం పట్టణ కేంద్రంలోని బడా భీమ్‌గల్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ డీలర్లకు గౌరవ వేతనంగా రూ. 5వేలు అందించి 300 రూపాయల బోనస్ అందించాలన్నారు. హమాలీల పది రూపాయల చార్జీలను ప్రభుత్వమే భరించి ఐదు నెలల కమిషన్ ను వెంటనే విడుదల చేసి ప్రతీ రేషన్ డీలర్‌కు హెల్త్‌కార్డు అందించాలన్నారు. ఈ నిరసనలు డీలర్లు బెజ్జోర శ్రీనివాస్ సురేష్ దత్తు, ప్రభు దేవేందర్, మంగ్యా నాయక్ తదితరులు ఉన్నారు.

ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు


ఎంపీ కలిసిన నాయకులు

బోధన్/రెంజల్/ముప్కాల్,ఆగస్టు25(ఆంధ్రజ్యోతి):జిల్లాబీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదినం సందర్భంగా మండలంలోని అమ్దాపూర్ గ్రామంలోని జగజ్జనని, మహంకాళి ఆలయంలో ఎంపీ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊటపల్లి, కల్దుర్కి పాఠశాలల్లో కేక్‌కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ధర్మపురి అరవింద్ బీజేపీ రాష్ట్ర నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్‌లు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్, మాజీ అధ్యక్షులు మనోహర్, బీజేపీ నాయకులు లక్ష్మారెడ్డి, వెంకటేష్, మోహన్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, జీలకర్ర ప్రవీణ్, శక్తి కేంద్రాల ఇన్‌చార్జులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులకు సోమవారం బీజేపీ మండల అధ్యక్షులు క్యాతం యోగేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు పండ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎంపీ అరవింద్ ఇలాంటి ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్, బీజేవైఎం అధ్యక్షులు పాల్గొన్నారు.

గుత్ప ద్వారా సాగునీటిని విడుదల చేయాలి

ఆర్మూర్, ఆగస్టు25 (ఆంధ్రజ్యోతి): గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటిని వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అల్లూరి గంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో అతితక్కువ వర్షపాతం ఆర్మూర్ డివిజన్ పరిధిలోనే ఉందని చెరువులు పూర్తిగా నిండకపోవడంతో పంటకునీరుఎంతో అవసరమన్నారు.నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అనాస్ ఎంపిక

నందిపేట, ఆగష్టు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వన్నెల్(కె) గ్రామానికి చెందిన అనాస్ అనే విద్యార్థి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనాడు. ఇటీవల జిల్లా కేంద్రంలోని నాగారంలో జరిగిన అండర్-14 అథ్లెటిక్స్ మీట్‌లో 60 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణ పతకం సాధించాడు. అలాగే లాంగ్‌జంప్, బ్యాక్‌త్రోలో కాంస్య పతకాలు సాధించాడు. ఈ నెల 30న హనుమకొండలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అనాస్ పాల్గొననున్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఒకరి అరెస్టు

ఆర్మూర్ టౌన్, ఆగస్టు25 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని ఆలూర్ బైపాస్ రోడ్డులో సోమవారం మధ్యాహ్నం పెర్కిట్ గ్రామానికి చెందిన షేక్ ఖలీద్ అనే వ్యక్తి గంజాయి విక్రయిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. అతని వద్ద నుంచి నాలుగు గంజాయి ప్యాకేట్లు సుమారు 36 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు.షేక్ ఖలీద్ మహా రాష్ట్రంలోని మాలేగావ్ గ్రామం నుంచి 20 ప్యాకేట్లు తీసు కు వచ్చి ఆర్మూర్ ప్రాంతంలో విక్రయిస్తున్నాడని తెలి పారు. కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రోటరీ సేవలను విస్తరించాలి

ఆర్మూర్, ఆగస్టు25 (ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ అందిస్తున్న సేవలు మారుమూల గ్రామాలకు విస్తరించాలని రోటర్లీ డిస్ట్రిక్ మాజీ గవర్నర్ ఎన్‌వి హన్మంత్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆర్మూర్‌లో నిర్వహించిన రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నూతన కార్యవర్గ సభ్యుల పదవి ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన అధ్యక్షుడు జక్కుల రాధాకిషన్,కార్యదర్శి ఖాందేష్ సత్యం తదితరుకు ప్రమాణ స్వీకారం చేయించారు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ముత్యాల సునీల్‌కుమార్

భీమ్‌గల్ రూరల్, ఆగస్టు25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోన్‌గొప్పుల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేశబోయిన సత్యనారాయణ, కొమ్ము మల్లేష్, కేతవత్ రాజ్‌కుమార్, మాలవత జగన్ సోమవారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర పురోగతిని దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలకు ఆకర్షి తులై పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండలకాంగ్రెస్‌పార్టీ నాయకులు స్వామి, దేవేందర్, అనంత్‌రావ్, రమేష్, రాగులు మోహన్ పాల్గొన్నారు.

వ్యవసాయ యాంత్రీకరణ పై దరఖాస్తులు

ఆలూర్,ఆగస్టు25(ఆంధ్రజ్యోతి):రైతుల కోసం వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రాయితీపై పరికరాల దరఖాస్తుల స్వీకరణ నేటి నుంచి ప్రారంభం అయిందని ఆలూర్ వ్యవసాయాధికారి రామ్‌బాబు తెలిపారు. జిల్లాకు మొత్తం 6742 యూనిట్లు కేటాయించగా మొదటి విడతగా రూ. 1.67 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ పథకం కింద పదకొండు రకాల వ్యవసాయ పరికరాలకు సబ్సిడీ వర్తించనుందని చెప్పారు. భూమి కలిగిన ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారులు రైతులు, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ లభిస్తుంది. దరఖాస్తు చేసుకునే సమయంలో రైతులు పట్టాపాస్‌బుక్, ఆధార్ కార్డు ఇవ్వాలి. గతంలో లబ్ధిపొందని రైతులకు ప్రాధాన్యత ఇవ్వబడతుందన్నారు. ఎంపికైన లబ్ధిదారుకు పరికరాలు సరఫరా చేసే కంపెనీ పేరుతో డీడీ తీసుకురావాలని వ్యవసాయ అధికారి రామ్‌బాబు తెలిపారు.

నలుగురికి నాలుగు రోజుల జైలు శిక్ష

సుభాష్‌నగర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి):శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన నలుగురికి నాలుగు రోజుల జైలు శిక్ష విధిస్తూ సెకండ్ క్లాస్ స్పెషల్ న్యాయాధికారి ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం రాత్రి నగరంలోని సాయిమెస్ వద్ద విశాల్, గోవింద్, సాయికుమార్, నవనాత్ అనే వ్యక్తులు శాంతిభద్రతలకు ఆటంకం కలిగించారని అన్నారు. వీరిపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి జడ్జి ముందు హాజరుపర్చగా నాలుగు రోజుల పాటు జైలు శిక్ష విధించి తీర్పు వెల్లడించినట్లు ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపారు.

నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

రెంజల్,ఆగస్టు25(ఆంధ్రజ్యోతి): నేడు మండలంలోని కల్యాపూర్, కందకుర్తి గ్రామాలలో లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొబిన్ ఖాన్ తెలిపారు. కళ్యాపూర్, కందకుర్తి గ్రామంలో నిర్మించిన డబుల్ బెమ్ రూమ్ ఇళ్లను లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

సిరికొండ,ఆగస్టు25(ఆంధ్రజ్యోతి):సిరికొండ మం డలం కొండూర్ గ్రామంలో జరిగిన ప్రమాదంలో చెల్లెం లక్ష్మి (65)చికిత్స కోసం నిజామాబాద్ తరలిస్తుండగా మార మధ్యలో చనిపోయినట్లు గ్రామస్తులు చెప్పారు.కొండూర్ గ్రామంలో సోమువారం నాడు బార్యభర్తలు మోటర్ బైక్‌పై వెల్తుండగా అదే గ్రామానికి చెందిన మరోక యువకుడు మొటర్‌బైక్‌పై పాఠశాల వద్ద ఎదురుగా వస్తు తగిలించడం వల్ల చెల్లెం గంగాయ్య, ఆయన బార్య చెల్లెం లక్ష్మీ బైక్‌పై నుంచి పడిపోయారు. ఈ ప్రమాదంలో లక్ష్మీ తలకు బలమైన దెబ్బ తగలడంతో కోమాలలోకి వెళ్లినట్లు చెప్పారు.మెరుగైన చికిత్సా నిమిత్తం నిజామాబాద్ ఆసుపత్రికి తరలిస్తుండగా ల క్ష్మి మార్గమధ్యలో చనిపోయినట్లు గ్రామస్తులు చెప్పారు. లక్ష్మికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు, మనుమలు, మనుమరాల్లు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిరికొండ ఎస్సై జాడీ రామకృష్ణ తెలిపారు. శవ పంచానామ చేసి పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

సురక్షితంగా బయటపడ్డ పశువుల కాపరులు

- శ్రమించిన పోలీసులు ఫైర్ సిబ్బంది
- 30 మేకలు గొర్రెలు నాలుగు గేదెలను ఒడ్డుకు చేర్చిన పోలీసులు, ఫైర్ సిబ్బంది


సురక్షితంగా బయటపడ్డ గొర్రె, గేదెల కాపరులతో పోలీసులు


మంజీరా నది నుంచి బయట పడ్డ గొర్రె, మేకలు

నిజాంసాగర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): 48 గంటల విరామం తర్వాత మళ్లీ నిజాంసాగర్ సోమవారం నాడు ఎత్తివేశారు. మంజీరా వెంట ఉన్న మగ్దుంన్పూర్ గ్రామానికి చెందిన అస్గర్ బండారి రాములు కలిసి లేక గొర్రెలతో పాటు గేదెలను కూడా మంజీరా నది ఒడ్డుకు మేపడానికి వెళ్లారు. సోమవారం ఉదయం నిజాంసాగర్ నీటిని వదలడంతో మంజీరా నదిలో గొర్రె మేకలు బండ్లు చిక్కుకుపోయాయి. పోలీసులకు సమాచారం అందగానే నీటిపారుదల శాఖ అధికారులు నిజాంసాగర్ వరద గేట్లను మూసివేయాలని కోరారు. దీంతో నీటి పారుదల శాఖ అధికారులు వరద గేట్లను మూసివేయడంతో పోలీసులు ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని గేదె, గొర్రె మేకలను ఒడ్డుకు చేర్చారు. పోలీసులు ఫైర్ సిబ్బంది దాదాపు నాలుగు గంటలపాటు శ్రమించి మేక గొర్రెల గేదెలతో పాటు కాపరులు సురక్షితంగా బయటకు తీసుకోవచ్చారు. సంఘటన స్థలాన్ని బాన్సువాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతయ్య, సబ్ ఇన్స్పెక్టర్ శివకుమార్‌తో పాటు పై సిబ్బంది చేరుకొని హుటాహుటిన గేదె మేకలతో కాపరులు బయటకు తీసుకురావడం పట్ల ప్రజలు ప్రశంసించారు.

సిద్దుల గుట్టపై ఘనంగా పల్లికీ సేవా

పెర్కిట్,ఆగస్టు25(ఆంధ్రజ్యోతి):పట్టణంలో ప్రసిద్ది గాంచిన నవనాథ సిద్దుల గుట్టపై సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పల్లకీ సేవా, ప్రత్యేక పూజలు ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు బి. సుమన్, పీసీ గంగారెడ్డి, కొడిగెల మల్లయ్య, చరణ్‌రెడ్డి, బొండ్లఆనంద్, రవి, బట్టు శంకర్, ప్రశాంత్‌గౌడ్, సిద్దుల గుట్ట సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నందిపేట, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌కు తరలి వెళ్ళారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు ఆలూరు విజయ భారతి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు.

సంక్షేమ పథకాలు అందించాలి


మాట్లాడుతున్న బ్రాహ్మణ సేవా సమాజ్ నాయకులు

బోధన్,ఆగస్టు25(ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణ సమాజంలో అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని వేద పండితులు ప్రవీణ్ మహరాజ్ అన్నారు. సోమవారం బోధన్ పట్టణంలోని ఏకచక్రేశ్వర ఆలయంలో రాష్ట్రస్థాయిలో అత్యున్నత పదవి లభించిన సందర్భంగా ఆయనకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అర్హులైన బ్రాహ్మణులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వీసీడీ చైర్మన్ గంగాధర్ రావు పట్వారీ, బోధన్ ఏసీపీ శ్రీనివాస్, సీఐ వెంకట నారాయణ, శివాలయం చైర్మన్ హరికాంత్ చారి, మారుతి మందిరం చైర్మన్ గుండెటి శంకర్, ప్రదీప్ గుప్తా, బ్రాహ్మణ సేవా సమాజ్ గౌరవ అధ్యక్షులు వినోద్ పట్వారీ, ఉమానంద్ వైద్య, మహిళ అధ్యక్షురాలు మనోజ్ మనీషా వైద్య, ఏకచక్ర తిరంగ సమితి అధ్యక్షులు అంకు మహేష్, మాజీ కౌన్సిలర్ దాము, అంకు సంతోష్ రెడ్డి, బీర్కూర్ బుజ్జి శంకర్, శ్రీనివాస్, సంగ్రామ్, శేఖర్, తేళ్ల కిరణ్, లక్ష్మణ్ రావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

లక్కోరలో పీహెచ్‌సీ నిర్మాణానికి భూమిపూజ

వేల్పూర్, ఆగస్టు25 (ఆంధ్రజ్యోతి):మండ లంలక్కోర గ్రామంలో నిర్మించనున్నా ప్రైమరి హెల్త్ సెంటర్ భవనానికి సోమవారం ఎంపీడీవో బాలకిషన్, డీటీ శ్రీకాంత్ భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో రమేష్, వేల్పూర్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ వీణ, పీహెచ్‌సీ ఇంచార్జి భాగ్య, ఏత శ్రీనివాస్, జీపీ కార్యదర్శి విజయ్‌కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఆత్మారాం, పీఏసీహెచ్ వైస్ చైర్మన్ శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు, ఆశవర్కర్లు, పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్

సెమిస్టర్ ఫలితాల విడుదల

డిచ్‌పల్లి, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి):తెలంగాణ విశ్వ విద్యాలయంలోని పీజీ ఇంటిగ్రేటెడ్ మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ 6వ సెమిస్టర్ రెగ్యూలర్ పరీక్షల ఫలితాలను సోమవారం రిజిస్ట్రార్ ఎం.యాదగిరి, కంట్రోలర్ కె.సంపత్‌కుమార్, అడిషనల్ కంట్రోలర్ టి.సంపత్ కుమార్‌లతో కలిసి విడుదల చేశారు. 26 మంది విద్యార్థులకు 25 మంది ఉత్తీర్ణులు కాగా ఒక విద్యార్థి ఫెయిల్ అయ్యారని తెలిపారు. పూర్తి వివరాల కోసం విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌ను సందర్శించాలని అన్నారు.

పోతంగల్‌లో తాళం వేసిన ఇంట్లో చోరీ

కోటగిరి,ఆగస్టు25(ఆంధ్రజ్యోతి): పోతంగల్ మండల కేంద్రంలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగినట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు. పోతంగల్ గ్రామానికి చెందిన రాములు అనే వ్యక్తి ఆదివారం బంధువుల ఇంటికి వెళ్లాడు. సోమవారం ఉదయం ఇంటికి తిరిగి వచ్చి చూసేసరికి తాళం పగులగొట్టి ఉండడంతో లోపలికి వెళ్లి చూడగా బీరువా తాళం పగులగొట్టి ఉంది. బీరువాలో రెండున్నర తులాల బంగారు ఆభరణాలతో పాటు 38తులాల వెండి ఆభరణాలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు. రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కోటగిరి ఎస్ఐ తెలిపారు.

విద్యార్థులకు అవగాహన కల్పించాలి

నిజామాబాద్‌లీగల్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి):ర్యాగింగ్ చట్టపరంగా నేరం ఒక కళాశాలలో రెండు రోజుల క్రితం జరిగిన ఘటనకు సంబంధించిన వివరాలను యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యుల నుంచి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి ఉదయ భాస్కర్ రావు మాట్లాడుతూ. సీనియర్లు జూనియర్లను ర్యాగింగ్ పాల్పడకుండా కమిటీ ప్రతినిధులు విస్తృ తంగా ప్రచారం చేయాలన్నారు. అవగాహన కార్యక్రమాలతో పాటు వాల్ పోస్టర్లను ఏర్పాటు చేయాలని తెలిపారు.ఎవరైనా ర్యాగింగ్ పాల్పడితే లీగల్‌సెల్ 9440901057కు సంప్ర దించాలని సూచించారు. సమావేశంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ రాజ్‌కుమార్ సుబేదార్, బాలాజీ, విశ్వక్ తదిత రులు పాల్గొన్నారు.

రెండు ఇసుక వాహనాల పట్టివేత

కోటగిరి,ఆగస్టు25(ఆంధ్రజ్యోతి): పోతంగల్ మండలంలోని సోంపూర్ గ్రామంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు వాహనాలను పట్టుకున్నట్లు కోటగిరి ఎస్ఐ సునీల్ తెలిపారు. సాలూర మండలం హున్స నుంచి ఇసుకను టాటా వాహనంతో పాటు మరో చిన్న ఆటోలో ఇసుకను నింపి అక్రమంగా తరలిస్తుండగా సోంపూర్ గ్రామంలో స్థానికులు వాహనాలను పట్టుకుని పోలీసులకు సమాచారం అందించారు. వాహనాలను స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌తో పాటు యాజమానులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బోధన్‌లో పిచ్చి కుక్క స్వైర విహారం

● ఐదుగురికి గాయాలు

బోధన్,ఆగస్టు25(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని సోమవారం గోశాల వద్ద పిచ్చి కుక్క స్వైర విహారం చేస్తూ ఐదుగురికి గాయపర్చింది. చికిత్స నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలివెళ్లారు. ఇటీవల కాలంలో కుక్కలస్వైర విహారం అధికమైందన్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి కుక్కలను నియంత్రించాలన్నారు.

క్రీడా పోటీల నిర్వహణపై సమావేశం


సమావేశానికి హాజరైన హెచ్‌ఎంలు, పీడీలు

ఆర్మూర్, ఆగస్టు25 (ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల అంతర్ పాఠశాలల క్రీడా పోటీల నిర్వహణపై సోమవారం ప్రధానోపాధ్యాయులు, వ్యాయమ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఆలూర్ మండల అంతర్ పాఠశాల క్రీడోత్సవాలను వచ్చేనెల 16, 17, 18 తేదీలలో నిర్వహించాలని నిర్ణయించినట్లు ఎంఈవో నరేందర్ తెలిపారు. క్రీడల నిర్వహణ కన్వీనర్‌గా హెచ్‌ఎ నరేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఫిజికల్ డైరెక్టర్ రాజేష్ వ్యవహరిస్తారన్నారు. సమావేశంలో వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, పీడీలు పాల్గొన్నారు.

బోధన్ మున్సిపాలిటిలో పరిశుభ్రతపై ప్రత్యేక శిక్షణ

బోధన్,ఆగస్టు25(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని మున్సిపాలిటీలో వీధి వ్యాపార విక్రేతలకు పరిశుభ్రతపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫుడ్ సెఫ్టీ ఇన్స్‌స్పెక్టర్ సునీత మాట్లాడుతూ వీధి ఆహార విక్రేతలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పరిశుభ్రతను పాటించడం వల్ల ప్రజారోగ్యాన్ని కాపాడవచ్చన్నారు. అనంతరం ఎన్ఏఎస్‌వీఐ రాష్ట్ర అధ్యక్షుడు రంగ చాలివాన్ మాట్లాడుతూ గత 26ఏళ్లుగావీధి విక్రేతలహక్కుల కోసం పోరాటం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, మెప్మా టీఎంసీశ్రీనివాస్, ట్రైనర్‌పొన్నాల దినాకర్,రాజుకుమార్‌లతో మహిళలుపాల్గొన్నారు.

భారీ గణనాథులతో ట్రాఫిక్ జామ్

పెర్కిట్, ఆగస్టు25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో వినాయక చవితి పురస్కరిం చుకొని భక్తులు దూర ప్రాంతాల నుంచి భారీ గణనా థులను మండపాలకు తరలిస్తున్నారు. ఈ సందర్భంగా భారీ గణనాథులతో రోడ్డు మొత్తం నిండిపోయి ఆర్టీసి బస్సులకు, ఇతర వాహనాలకు సమస్యలు తలెత్తాయి.

పేదలకు బియ్యం పంపిణీ

ఆర్మూర్ టౌన్, ఆగస్టు25 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని జిరాయత్ నగర్‌లోని విద్యాహైస్కూల్‌లో సోమవారం రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు ఖాందేష్ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్‌పవార్, ఉపాధ్యక్షుడు జిందం నరహరి, ఎస్‌జీ శ్రీకాంత్, కోశాధికారి గోనే శ్రీధర్, గంగాధర్, తులసి పట్వారి, మీరా శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌లో ప్రసవం


శిశువును బంధువులకు ఇస్తున్న అంబులెన్స్

ఆర్మూర్,ఆగస్టు25 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన గర్భిణులు 108 అంబులెన్స్‌లో సోమవారం ప్రసవించింది. చెంచమ్మ అనే గర్భిణీకి పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్‌లో ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యంలో పురిటి నొప్పులు రావడంతో అంబులెన్స్‌లోనే ప్రసవించింది. తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నట్లు అంబులెన్స్ సిబ్బంది త్రిష, రాజయ్య తెలిపారు.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా సురేందర్


సురేందర్(ఫైల్)

డొంకేశ్వర్,ఆగస్టు25 (ఆంధ్రజ్యోతి): డొం కేశ్వర్ మండల కేంద్రానికి చెందిన పోతు గంటి సురేందర్ బీజేపీ పార్టీ జిల్లా ఉపాధ్య క్షుడిగా నియమితులయ్యారు. జిల్లా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్‌రావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా సంఘ కార్యనిర్వహక బాధ్యతలు నిర్వహించి, ఎంపిటీసీగా ఎన్నికై, మండల అధ్యక్షుడిగా కొనసాగి జిల్లా కార్య దర్శిగా బాధ్యతలు చేపట్టి నేడు ఉపాధ్యక్షుడి గా నియామకమయ్యారు.

101 మట్టి గణపతి ప్రతిమల పంపిణీ



మట్టి గణపతి ప్రతిమల పంపిణీ చేస్తున్న దృశ్యం

నందిపేట, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తల్వేద గ్రామంలో సోమవారం మట్టి వినాయకుడిని పూజించండి-ప్రకృతిని కాపాడండి అనే నినాదంతో మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ డాక్టర్ సాత్విక రెడ్డి ఉచితంగా పంపిణీ చేశారు.పీజీ ఆల్ ఇండియా ఎంట్రెన్స్‌లో 12వేల ర్యాంకు రావడంతో డాక్టర్ సాత్వికరెడ్డి 101మట్టి వినాయక ప్రతిమ లను గ్రామస్తులకు ఉచితంగా అందజేశారు. స్టేట్‌లో 500లోపు ర్యాంకు వస్తుందని హైదరాబాద్‌లోని ఉస్మానియా, గాంధీ హస్పిటల్‌లో పీజీ సీటు ఖచ్చితంగా వస్తుందని సాత్విక రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిప్పెర సాయరెడ్డి, ఏర్రం రాజేశ్వర్, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

నిజాంసాగర్‌కు జల కళ

- ఎగువ ప్రాంతం నుంచి 15,482 క్యూసెక్కుల వరద నీరు రాక..
- వీఆర్ నెంబర్-5లో రెండు గేట్లు ఎత్తివేత..
- ప్రధాన కాలువ వెంట ఆయకట్టుకు 2,100 క్యూసెక్కుల నీరు విడుదల
- 1405 అడుగులకు గాని 1404.57 అడుగుల నీటి సామర్థ్యం
- 17.802 టీఎంసీలకు 17.181 టీఎంసీల నీటి సామర్థ్యం నిలువ


పూర్తి నీటి సామర్థ్యంతో నిజాంసాగర్ ప్రాజెక్టు


వీఆర్ నెంబర్ ఐదులోని రెండు గేట్లను ఎత్తి దిగువ మంజీరాకు నీటిని వదులుతున్న దృశ్యం

నిజాంసాగర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ఉభయ జిల్లాల వరప్రదాయని నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యంతో సోమవారం నాటికి నిండుకుంది. దీంతో ప్రాజెక్టు నిండు జలాలతో కనువిందు చేస్తుంది. 48 గంటల విరామం తరువాత సోమవారం ఉదయం నిజాంసాగర్ వీఆర్ నెంబర్-5 గేట్లలోని రెండు గేట్లు ఎత్తి 133.8 క్యూసెక్కులన్నిటినీ దిగువ మంజీరాలోనికి వదిలి వేస్తున్నారు. ఆయకట్టు కింద వేసిన పంటలకు లక్ష 35 వేల ఎకరాలకు ప్రధాన కాలువ ద్వారా 2,100 క్యూసెక్కుల నీటిని వదిలివేస్తున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులోనికి ఈనెల 18వ తేది నుంచి భారీ వరద నీరు మంజీరా వెంట రావడంతో ఈనెల 18 నుంచి 23వ తేది వరకు దాదాపు 25 టీఎంసీలన్నిటినీ మంజీరా నదిలోనికి వదిలి వేసే విషయం పాఠకులకు తెలిసిన విషయమే. సోమవారం ఉదయం నాటికి మంజీరా వెంటా వరద నీరు 15,482 క్యూసెక్కులు వస్తు ఉండటంతో నీటి పారుదల శాఖ అధికారులు వరద గేట్లు ఎత్తి 13,382 క్యూసెక్కుల నీటిని గేర్ల ద్వారా మంజీరా నదిలోనికి వదిలేస్తున్నారు. ఎగువ నుంచి భారీ వరద నీరు రావడంతో అధికారులు పూర్తి నీటి మట్టాన్ని నిలువ చేయలేకపోయారు. ఎగువ మంజీరా నుంచి వరద నీరు తగ్గుముఖం పట్టడంతో ఈ నెల 24 నుంచి నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి మట్టాన్ని నిల్వ చేశారు. దీంతో ఉభయ జిల్లాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్ల మూసివేత

- ప్రాజెక్టు గేట్లను మూసివేసిన అధికారులు తగ్గిన ఇన్‌ఫ్లో
- కాలువలకు కొనసాగుతున్న నీటి విడుదల


శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లను మూసివేసిన దృశ్యం

మెండోర , ఆగస్టు25 (ఆంధ్రజ్యోతి): ఉత్తర తెలంగాణ జిల్లాలను సస్యశ్యామలం చేస్తున్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులోకి భారీగా వ రద నీరు చేరడంతో ప్రాజెక్టు గేట్ల ద్వారా గోదావరిలోకి మిగులు జాలను విడుదల చేశారు. దీంతో ప్రాజెక్టు నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరడంతో ప్రాజెక్టులోకి వచ్చిన వరద నీటిని ప్రాజెక్టు గేట్ల ద్వారా కాకతీయ, ఎస్కేప్ గేట్ల ద్వారా విడుదల చేసారు. సోమవారం ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో తగ్గడంతో ప్రాజక్టు గేట్లను మూసివేసినట్లు ప్రాజెక్టు ఈఈ చక్రపాణి తెలిపారు. ఉదయం ప్రాజెక్టులోకి 41867 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో 4 వరద గేట్ల ద్వారా 12320 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేశారు. ప్రాజెక్టులోకి స్వల్పంగా వరద తగ్గు ముఖం పట్టడంతో ప్రాజెక్టు గేట్లను మూసివేశారు. సాయంత్రం ప్రాజెక్టులోకి 29వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు నుంచి ఎస్కేప్ 5 గేట్ల ద్వారా 3500 క్యూసెక్కులు, కాకతీయ కాలువ ద్వారా 4500 వేల క్యూసెక్కుల, వరద కాలువ ద్వారా 20వేల క్యూసెక్కుల, సరస్వతి కాలువకు 500 క్యూసెక్కులు, నీటిని విడుదల చేసినట్లు వివరించారు. ప్రాజెక్టు నుండి ఆవిరి రూపంలో 666 క్యూసెక్కులు, లక్ష్మీ కాలువకు 150 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 232 క్యూసెక్కులు ఔట్ ఫ్లో పోతుందని ఈఈ తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగుల(80 టీఎంసీలు కాగా) సోమవారం సాయంత్రానికి 1090.90 అడుగుల (80 టీఎంసీల) నీటి నిల్వ ఉందన్నారు.

దిగుబడి లేక పెసర రైతుల పరేషాన్


ఉమ్మడి మద్నూర్ మండలంలో నష్టపోయిన పెసర పంట

మద్నూర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ఈ ఖరీఫ్ సీజన్‌లో పెసర సాగుచేసిన రైతులపై ప్రకృతి కన్నెర్ర చేసింది. దానికి తోడు అరకొరగా రైతు చేతికొచ్చిన పంటను విక్రయించుకునే దశలో ఒక్కసారి బహిరంగ మార్కెట్‌లో ధర అ మాంతం పడిపోయింది. దీంతో పెసర రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అయినప్పటికీ మార్క్‌ఫెడ్ ఇంతవరకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ఎలాంటి ప్రణాళిక సిద్ధం చేయలేదు. ఇది ప్రైవేట్ వ్యాపారులకు అంది వచ్చిన అవకాశంగా మారింది. ఈ ఏడాది ఉమ్మడి మద్నూర్ మండలంలో రైతులు 1250 ఎకరాలలో పెసర పంట సాగు చేశారు. సీజన్ మొదట్లో పెసర పంట ఎంతో ఆశాజనకంగా ఉంది. ఎకరాకు ఆరేడు క్వింటాళ్ల దిగుబడి వస్తుందని రైతులు ఆశపడ్డారు. తీరా పూత, పిందె, కాయ, తయారైన తర్వాత ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో వరదల్లో పంట నష్టపోయింది. దీంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయి. కోత దశకు వచ్చిన పెసర పంట మొత్తం వర్షాలకు దెబ్బతింది. మి గిలిన పెసర కాయ దశలోనే రంగు మారాయి. దిగుబడి కాస్త రెండు క్వింటాళ్లకు పడిపోయింది. అయినప్పటికీ రైతులు పంటను భూమిపైన వదిలేయలేక యంత్రాలతో కోయిస్తున్నారు. ఇదే సమయంలో ఒక్కసారిగా పెసర్ల ధరలు అమాంతం పడిపోయాయి. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ద్వారా క్వింటాలు ఒక్కింటికి రూ. 8 వేలకు పైగా ఉండగా, బహిరంగ మార్కెట్‌లో ఆ ధర రూ.5 వేలకు పడిపోయింది. అరకొరగా వచ్చిన పెసర్లు రంగు మారడంతో అమ్ముకోవడానికి రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. రైతుల కష్టాలు కన్నీళ్లను ప్రైవేట్ వ్యాపారులు సొమ్ము చేసుకునేందుకు ఒక్కసారిగా రేట్లు తగ్గించివేశారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వ ఆధీనంలోని మార్క్‌ఫెడ్ అధికారులకు చీమ కుట్టినట్లు కూడా లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎకరం ఒక్కింటికి వచ్చిన ఒకటి, రెండు క్వింటాళ్ల పెసర్లను తక్కువ ధరలకే ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించుకోవాల్సి వస్తుండటం తమ దౌర్భాగ్యం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్క్‌ఫెడ్ అధికారులకు రైతుల ప్రయోజనాలు పట్టవా? అని నిలదీస్తున్నారు. మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో పెసర్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించాలని ప్రజా ప్రతినిధులను రైతులు కోరుతున్నారు.

పత్తా లేని ప్రత్యేక అధికారులు


బొమ్మన్‌దేవ్‌పల్లి గ్రామ పంచాయితీ భవనం

- పేరుకుపోతున్న చెత్తాచెదారం
- వీధుల్లో వెదజల్లుతున్న దుర్వాసన
- పట్టించుకోని పంచాయతీ కార్యదర్శులు

నసురుల్లాబాద్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో ప్రతి గ్రామానికి వివిధ శాఖ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారు. అయితే వారు నియామకమైన నెలలు గడుస్తున్నా ఆ వైపు కనీసం ఒక్కసారి కూడా కన్నెత్తి చూడటం లేదు. దీంతో గ్రామాలు కంపు కొడుతున్నాయి. మురికి కాలువలు నిండాయని, వీధులు కంపు కొడుతున్నాయని చెప్పుకోవడానికి ఎవరూ కానరావడం లేదు. నసురుల్లాబాద్ మండలం సంగం, బొప్పాస్‌పల్లి, బొమ్మన్‌దేవ్‌పల్లి గ్రామాల్లో మురికి కాలువలు నిండి కంపు కొడుతున్నాయి.

● వీధులు అధ్వానం...

వీధుల్లో మురుగు పేరుకుపోవడంతో రోగాలు పెరిగే అవకాశాలున్నాయి. అకాల వర్షాలు, ఈదురు గాలుల బీభత్సం వల్ల మురుగు కాలువలు నిండాయి. నసురుల్లాబాద్ మండలంలోని ఆయా గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు నామమాత్రపు విధులు నిర్వహిస్తున్నారని పలువురు చెబుతున్నారు. నిత్యం వీధులు శుభ్రం చేయాల్సిన వారే కనీసం వీధుల వైపు కన్నెత్తి చూడటం లేదు. దీంతో రోడ్డుపై గడ్డి, పిచ్చి మొక్కలు మొలవడంతో దోమలకు అవాసాలుగా మారాయి. దీంతో రోడ్డుపై నడిచినా కూడా దుర్గంధం కొడుతోంది. గతంలో మురుగు కాలువలు నిండితే స్థానిక సర్పంచ్‌కు చెబితే సిబ్బందిని పంపించి శుభ్రం చేయించేవారు. కాని ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదు.

● నిధుల కొరత ఓ వైపు

అయితే ప్రత్యేక అధికారుల పాలన నాటి నుంచి ఇప్పటి వరకు నిధుల విడుదల కాలేదని పలువురు పంచాయతీ కార్యదర్శులు చెబుతున్నారు. తమ సొంత డబ్బులతో పనులు చేయిస్తున్నామంటున్నారు. కనీసం సిబ్బందికి జీతాలు కూడా ఇవ్వాలన్న సొంత డబ్బుల నుంచి ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.

● వీధులన్నీ శుభ్రం చేయించాలి

గ్రామంలో మురుగు కాలువలు నిండిపోయాయి. పంచాయతీ సిబ్బంది పట్టించుకుని శుభ్రం చేయించాలి. పలు చోట్ల గడ్డి మొలిచి అక్కడే మురుగు ఏర్పడి కంపుకోతుతోంది. సంబంధిత అధికారులు స్పందించాలని కోరుతున్నాం.

- సాయి, నసురుల్లాబాద్

మట్టి గణపతుల ప్రతిష్ఠాపనతో పర్యావరణ పరిరక్షణ


విక్రయానికి సిద్ధంగా ఉన్న మట్టి గణపతులు


మట్టి గణపతి

ఆర్మూర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి పండగ వచ్చిందంటే ఊరువాడలో సంబరాలు మిన్నంటుతాయి. యువకులు వాడవాడలో గణేష్ మండళ్లను ఏర్పాటు చేసి వినాయక ప్రతిమలను ప్రతిష్ఠిస్తారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ) వినాయకుల ప్రతిమల స్థానంలో మట్టి వినాయకులను ప్రతిష్ఠించాలనే చైతన్యం ఎంతో కొంత ప్రజల్లో వచ్చింది. మట్టి గణపతులు ఏర్పాటుపై ప్రచారం చేసిన దాఖలాలు లేవు. మట్టి గణపతులను పూజిద్దామంటూ ప్రకటనలు చేశారే తప్ప ఆచరణలో మాత్రం అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు ఏ మాత్రం దృష్టి సారించడంలేదు. ప్రతీ సంవత్సరం వేలాది గణనాధులను ప్రతిష్ఠించి పూజలు చేసిన అనంతరం చెరువులో నిమజ్జనం చేస్తారు. వీటిలో 90శాతం పైగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక ప్రతిమలు కావడంతో వాటిని చెరువులో నిమజ్జనం చేయడం వల్ల నీరు కలుషితమవుతున్నా యి. దీని వల్ల నీటిలో ఉండే జీవరాసులు నశించే ప్రమాదం ఉంది. అధిక సంఖ్యలో ప్రజలు మట్టి గణపతులను ప్రతిష్ఠించడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. పీవోపీ గణపతుల ధరతో పోలిస్తే మట్టి గణపతుల ధర ఎక్కువగానే ఉంటుంది. ముఖ్యంగా ప్రజలు ఇళ్లలో పూజలు నిర్వహించి చిన్నచిన్న గణపతుల స్థానంలో మట్టి గణపతులనే కొనుగోలు చేస్తున్నారు.

రసాయనాలతో హానీకరం..

సాంప్రదాయంగా కొనుగోలు చేస్తున్న రంగురంగుల గణపతులు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ)తో తయారు చేయడం వల్ల అనేక అనార్థాలు కలుగుతాయి. పీవోపీతో జిప్స మ్, సల్ఫర్, మెగ్నిషియం, సిలికన్ అనే రసాయనాలు ఉంటాయి. గణనాథులను చెరువులో నిమజ్జనం చేసే సందర్భంలో అవి నీటిలో కరగక భూమిలో ఇంకిపోకుండా నీరు కలుషితమవుతాయి. దీని ద్వారా నీటిలోని జలచరాల మనుగడకు హానీ కలుగుతుంది. దీంతో పాటు ఆయా చెరువుల్లో స్నానాలు చేసే ప్రజలు చర్మవ్యాధుల బారిన పడే ప్రమాదం లేకపోలేదు. వినాయక విగ్రహాలకు వేసే రంగుల్లో రేడియం, సీసం కర్బణం, క్రోమియం అనే బార మూలకాలు ఉంటాయి. అవినీటిలో కలిగి జీవాలకు హానీ కలిగిస్తాయి. ప్లాస్టర్ ఆఫ్ ఫారిస్‌తో తయారు చేసిన గణపతులను కొనుగోలు చేస్తే పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుంది.

మట్టి గణపతులతో ప్రయోజనాలు..

మట్టి గణపతులను ప్రతిష్ఠిస్తే పర్యావరణానికి మేలు చేసిన వారమవుతాం. వీటిలో కెమికల్స్ ఆర్టిఫిషియల్ రంగులు వాడకుండా మట్టితో తయారు చేయడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి. మట్టి గణపతులను సైతం వివిధ రూపాల్లో పెద్ద సైజ్‌లో కూడా తయారు చేసి విక్రయిస్తున్నారు. మట్టి గణపతుల తయారీలో ఎక్కువ ఫ్రెండ్లీ కలర్స్ వాడతారు. ఆకులు. పువ్వుల వల్ల ఈ రంగులు తయారవుతాయి. వీటి వల్ల ప్రమాదం ఏమి ఉండదు. మట్టి గణపతులను ప్రతిష్ఠించి చెరువులో నిమజ్జనం చేయడం వల్ల కాలుష్యన్ని అరికట్టడమే కాకుండా చెరువుల్లో పూడికతీసిన మట్టి పంటలకు ఎరువులుగా వినియోగించే అవకాశం ఉంటుంది. మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలని పర్యావరణ ప్రేమికులు, విద్యావంతులు కోరుతున్నారు.

మట్టి గణపతులతో పర్యావరణ పరిరక్షణ

- జిందం నరహరి, విశ్రాంత ఉపాధ్యాయుడు, ఆర్మూర్



మట్టి గణపతులు ప్రతిష్ఠించడం వల్ల పర్యావరణాన్ని కాపాడవచ్చు. వీటిలో రసాయనాలు ఉండవు. నిమజ్జనం సందర్భంగా చెరువులో నీరు కలుషీతం కాకుండా కాపాడవచ్చు. మట్టి గణపతులు వాడడం వల్ల నిమజ్జనం అనంతరం చెరువులోని మట్టి పంట పొలాలకు సేంద్రీయ ఎరువుగా కూడా ఉపయోగపడుతుంది. దీని వల్ల పర్యావరణాన్ని కాపాడిన వారమవుతాం. పీవోపీ గణపతుల నిమజ్జనం వల్ల చెరువుల్లోని నీరు కలుషితం కావడమే గాకుండా అందులో ఉండే చేపలు లాంటి జీవాల మనుగడకు ముప్పు వాటిల్లుతుంది. మట్టి గణపతుల ప్రతిష్ఠాపనపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలి.

సమస్యల వలయంలో రామారెడ్డి ఆర్టీసీ బస్టాండ్

● పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు


రామారెడ్డి బస్టాండ్

రామారెడ్డి, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): పేరు గొప్ప ఊరు దిబ్బగా మారింది. రామారెడ్డి ఆర్టీసీ బస్టాండ్ దుస్థితి. గతంలో రామారెడ్డి పెద్ద గ్రామ పంచాయతీగా పేరు ఉందనే నేపథ్యంలో నూతన జిల్లాల్లో భాగంగా నూతన మండలంగా రామారెడ్డి ఏర్పడింది. ఈ నేపథ్యంలో పేరుకు ప్రభుత్వ ఆర్టీసీ బస్టాండ్ అయినప్పటికీ ప్రైవేట్ బస్టాండ్‌గా నిలిచి పోతుంది. గత కొన్ని సంవత్సరాల ముందు రథాల రామారెడ్డిగా పేరు చేర్చుకున్న? నూతన జిల్లాల్లో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంగా మారగా రామారెడ్డి పెద్ద గ్రామ పంచాయతీ మండల కేంద్రంగా మారిపోయింది. కామారెడ్డి జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల కేంద్రం అభివృద్ధి చెందడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎలాంటి సంబంధించిన వసతులు లేకపోవడంతో ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురవున్నారు. బస్టాండ్ వద్ద వసతులు లేకపోవడంతో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. బస్టాండ్ వద్ద ప్రజలకు భద్రత ఏర్పాట్లు కనుమరుగు అవుతున్నాయి. ఆర్టీసీ బస్టాండ్ లోనికి బస్సులు రాకపోవడంతో ప్రజలు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. పేరుకే ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రజలకు ఎలాంటి సంబంధం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రయాణికుల భద్రత ఏర్పాట్లు లేకుంటే సర్వం బుడిదే అవుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. బస్టాండ్ వద్ద ప్రయాణికులు మహిళలు, పెద్దలకు, విద్యార్థిని, విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. బస్టాండ్ వద్ద ప్రయివేటు దుకాణాలు, హోటళ్ల ఉండడంతో ప్రజలకు రాకపోకలకు ఆటంకం ఏర్పడుతుంది. కాగా రామారెడ్డి మండల కేంద్రం - ఇసన్నపల్లి గ్రామాల మధ్య వెలసిన దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయాని తెలంగాణ, ఆంధ్ర జిల్లాల భక్తులు హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎలాంటి సదుపాయాలు, సిబ్బంది లేకపోవడం, బస్సులు లోపలికి రాకపోవడంతో ప్రజలకు భద్రత, వసతుల ఏర్పాట్లు ఏ మాత్రం లేకపోతే ప్రజలకు తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నేతృత్వంలో రామారెడ్డి మండల కేంద్రానికి రథాల రామారెడ్డి పేరు మార్చి, వసతులు లేకపోవడం, ఆర్టీసి బస్సులు, రాకపోవడంతో అంతరాయాలు లేకుండా మార్చాలని ప్రజలు కోరుతున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల కేంద్రంలో అనేక రకాల వసతులను కల్పించాలని ప్రజలు, యువకులు కోరుతున్నారు.

ఆయిల్‌పామ్‌తో లాభాలు ఫుల్

- ఉద్యానవనశాఖ అధికారి రాజు


ఎరువుల వాడకంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

కమ్మర్‌పల్లి, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ఆయిల్ పామ్ తోటల పెంపకంలో రైతులు ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక లాభాలు వస్తాయని ఉద్యానవనశాఖ అధికారి రాజు అన్నారు. సోమవారం మండలంలోని ఉప్లూర్ గ్రామంలో ఆయిల్‌పామ్ సాగుక్షేత్రంలో, స్థానిక రైతుఎదికలో మండల వ్యవసాయాధికారి రమ్యశ్రీ అద్వర్యంలో ఆయిల్ పామ్ సాగు రైతులకు ఎరవుల యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంటసాగు మొదటి ఏడాది ఎస్ఎస్‌పి 1250 గ్రాములు, యూరియా 870 గ్రాములు, పొటాష్ 667 గ్రాములు. రెండవ సంవత్సరం ఎస్ఎస్‌పి 2500 గ్రాములు, యూరియా 1740 గ్రాములు, పొటాష్ 1333 గ్రాములు. మూడవ ఏడాది ఎస్ఎస్‌పి 2000 గ్రాములు, యురియా 2610 గ్రాములు, పొటాష్ 3750 గ్రాములు. సిఫారసు చేసిన ఎరువుల నాలుగు భాగాలుగా చేసుకుని ప్రతి 3 నెలలకోమారు చెట్టుకు అందించాలని సూచించారు. ఊక్ష్మపోషకాలైన బెరాన్‌ను మొక్క కు 25 గ్రాములు, మరో 5 రోజులకు మెగ్నిషియం సల్ఫైట్‌ను మొక్కకు 125 గ్రాముల చొప్పున ప్రతీ మూడు నెలలకోమారు కచ్చితంగా వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రమేష్, రైతులు పిప్పెర అనీల్, బద్దం మోహన్ రెడ్డి, బద్దం మురలి రెడ్డి, కిష్టరెడ్డి, కొమ్ముల మురళి రెడ్డి పాల్గొన్నారు.

భీమ్‌గల్ రూరల్: మండలంలోని బడా భీమ్‌గల్, దేవక్కపేట్, తాళ్లపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ఆయిల్‌ఫామ్ పంటలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ఈ సదస్సులో ఏఈవోలు స్నేహ, భార్గవ్, హర్టికల్చర్ అధకిఆరి రోహిత్, క్లస్టర్ ఆయిల్‌పామ్ అధికారి నగేష్, సిర్పూర్ కాగజ్ పేపర్ ఏరియా మేనేజర్ శ్రీధర్, ఆయా గ్రామాల ఆదర్శ రైతులు, రైతులు పాల్గొన్నారు.

ఇకపై సన్న బియ్యం చేతి సంచుల్లో..

● వచ్చే నెల నుంచి అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు



బియ్యం సంచులపై సీఎం, డిప్యూటీ సీఎం ఫోటోలు

మద్నూర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందించే సన్న బియ్యం సరఫరా వచ్చేనెల సెప్టెంబరు మాసం నుంచి కొత్త పంతాలు సాగనుంది. వచ్చే నెల నుంచి లబ్ధిదారులకు బియ్యాన్ని ప్రత్యేకంగా తయారు చేసిన సంచుల్లో అందించనున్నారు. పర్యావరణ రహితంగా గుడ్డ కాగితంతో తయారుచేసిన చిన్న చేతి సంచుల్లో బియ్యాన్ని అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. పర్యావరణ పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. అందులో భాగంగా ఆహార భద్రతా లబ్ధిదారులకు ప్రత్యేకంగా తయారుచేసిన బ్యాగుల్లో బియ్యాన్ని అందించేందుకు పౌర సరఫరాల శాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్లాస్టిక్ సంచుల వినియోగం తగ్గించడంతో పాటు ఇతర అవసరాలకు వినియోగించుకునేలా తయారు చేయించిన చేతి బ్యాగులను ఆహార భద్రతా లబ్ధిదారులకు అందించనున్నారు. లబ్ధిదారుల కుటుంబంలో సభ్యుడికి ఆరు కిలోల చొప్పున బియ్యాన్ని పంపిణీ చేయనున్నారు. దీంతో ప్రత్యేక సంచులను ఆరు కిలోల ప్యాకింగ్‌తో సిద్ధం చేసిన బియ్యాన్ని ఎంఎల్ఎస్ పాయింట్లకు ఇప్పటికే చేరుకున్నాయి. కొన్ని కేంద్రాలకు బియ్యం నింపిన సంచులు సరఫరా జరగగా, మరి కొన్ని స్టాక్ పాయింట్లకు బియ్యం వేరుగా క్లాత్ బ్యాగులు వేరుగా అందినట్లు సమాచారం.

● సీఎం, డిప్యూటీ సీఎం ఫొటోలతో చేతి సంచి

ఆహారభద్రత పథకంలో భాగంగా రేషన్ బియ్యాన్ని అందించే సంచులపై సీఎం, డిప్యూటీ సీఎం, పౌరసరఫరాల శాఖ మంత్రి ఫోటోలు ముద్రించి ఉన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోటోలను చేతి సంచులపై ఒకవైపున ముద్రించగా మరోవైపున హస్తం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలకు సంబంధించిన పథకాల వివరాలను ముద్రించారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఫోటో కింద అందరికీ సన్న బియ్యం ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం అనే నినాదంతో పాటు తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అని ముద్రించారు.

● కొత్త రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ

పాత రేషన్ కార్డు దారులతో పాటు నూతనంగా జారీ చేసిన కార్డుదారులకు సెప్టెంబర్ మాసం నుంచి సన్నబియ్యాన్ని అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

విద్యార్థులకు భోజనం ప్లేట్లు అందజేత

బీర్కూర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బసవ రాజ్, యోగేశ్వర్ సోమవారం వంద స్టీల్ ప్లేట్లను అందజేశారు. బీర్కూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేసేందుకోసం ప్లేట్లను అందజేశామని వారు తెలిపారు. ఈ మేరకు ఎంఈఓ వెంకన్నకు ప్లేట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకన్న, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ రాములు, ఉపాధ్యాయులు శివరాం. సంజీవ్ రెడ్డి, అశోక్, దశరత్, భారత్, సోమేశ్వర్, కాజా, రవంతి, గంగమణి, మల్లేశ్వరి. విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న గ్రామస్తులు

నసురుల్లాబాద్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో సోమవారం గ్రామంలో గత మూడు రోజుల క్రితం మరణించిన మేదరి రాములు కుటుంబ సభ్యులకు గ్రామస్తులు ఆర్థిక సహాయం అందించారు.. గ్రామంలో మరణించిన నిరుపేద కుటుంబాలకు తమవంతుగా గ్రామ ప్రజలు నగదును పోగు చేసి దినకర్మ రోజు కుటుంబ సభ్యులకు అందిస్తామని గ్రామస్తులు పేర్కొన్నారు. మనం చేసే సహాయం పలువురికి ఆదర్శంగా నిలవాలని ఆలయానికి ఎన్ని లక్షలు ఇచ్చిన భక్తుడని అంటారని, ఆపదలో ఉన్న వ్యక్తికి రూ.10 అందించిన దేవుడు అంటారని ఈ నినాదంతోనే వారు ముందుకెళ్తున్నామని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. అందులో భాగంగానే రూ.15వేలు బాధిత కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో అరిగే సాయిలు, వనం వెంకటేశ్వరరావు, మోసిన్,ఫయాస్, చాకలి సాయి, టేకుర్ల సాయిలు,మంగలి సాయికుమార్, దాది మల్లేష్, అరిగే రవి, పోచయ్య పాల్గొన్నారు.

విత్తన గణపతులు అందజేత



సీఐకి విత్తన గణపతి అందజేస్తున్న నాయకులు

నసురుల్లాబాద్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): నస్రులాబాద్ మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ నాయకులు అధికారులకు విత్తన గణపతులను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా హరిత సేన విత్తన గణపతులను మండల కేంద్రంలో తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలతో పాటు పోలీస్ స్టేషన్‌లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు నరసింహులు గౌడ్, అల్లం రాములు, టేకుర్ల సాయిలు, మంగలి సాయి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

భోజన షెడ్డుకు భూమి పూజ

తాడ్వాయి, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం విద్యార్థుల భోజన షెడ్డుకు ప్రముఖ శాస్త్రవేత్త, బిజెపి నాయకులు పైడి ఎల్లారెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ తాను చదువుకున్న స్కూల్‌ను అభివృద్ధి చేయాలని కోరికతో రూ.4లక్షలతో షెడ్డును నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం లింగం, మండలాధ్యక్షుడు వెలమ సంతోష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రవీందర్ రావు, లింగారావు, మాజీ వైస్ ఎంపీపీ ముదామ్ నర్సింలు, విడిసి చైర్మన్ మేకల రాజు, గ్రామ బిజెపి అధ్యక్షులు దత్తు, మండల ఎంఈఓ రామస్వామి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ, బిజెపి నాయకులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

రాజిరెడ్డికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్



నివాళ్లు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్

కామారెడ్డిటౌన్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మండలం నర్సన్నపల్లి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు, రైతు చిదుర రాజిరెడ్డి ఆకస్మికంగా మరణించడంతో మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్ నివాళ్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గోపిగౌడ్, మండల ప్రధానకార్యదర్శి గూడెం బాలరాజు, అధికార ప్రతినిధి బలవంతరావు, హనుమాన్లు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

లింగంపేట, అగస్ట్ 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సజ్జన్‌పల్లిలో పోలీసులు పేకట స్థావరంపై దాడి చేసి ఏడుగురు పేకాటరాయుళ్లను పట్టుకున్నట్లు ఎస్సై దీపక్‌కుమార్ తెలిపారు. పేకాల రాయుళ్ల నుంచి రూ.3220, నాలుగు సెల్‌ఫోన్‌లు, నాలుగు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

దాబా పోలీసుల దాడి

లింగంపేట, అగస్ట్ 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని నల్లమడుగు చౌరాస్తాలోని శ్రీ రేణుక ఫ్యామిలీ దాబాలో అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తుండగా ఆదివారం రాత్రి పోలీసులు రైడ్ చేసినట్టు ఎస్సై దీపక్‌కుమార్ తెలిపారు. అనంతరం కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ



పరామర్శిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు

సదాశివనగర్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇటీవల కుటుంబ సభ్యులను కోల్పోయిన కార్యకర్తల కుటుంబాలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, మండల అధ్యక్షుడు కుంట రాంరెడ్డి సోమవారం పరామర్శించారు. మండలకేంద్రానికి చెందిన వడ్ల రాజమౌళి గారి తల్లి, కుంట ప్రతాప్ రెడ్డి కుమారుడు ఇటీవల స్వర్గస్తులైనందున వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గడిగే రవీందర్‌రావు, మండల కార్యదర్శి చక్రధర్‌గౌడ్, నాయకులు గంగారెడ్డి, సాయిలు, సాగర్‌రెడ్డి, రాజారెడ్డి, సత్యంరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మహేష్, నవీన్, నారాయణరెడ్డి, రమేష్‌రెడ్డి, శేఖర్, దిలీప్, కిషన్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల కమిషన్‌ను వెంటనే విడుదల చేయాలి



ఎల్లారెడ్డి ఆర్డీవోకు వినతి ఇస్తున్న డీలర్లు



తాడ్వాయి వినతి పత్రం సమర్పిస్తున్న డీలర్లు



తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం



భిక్కనూరు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం



లింగంపేటలో వినతి పత్రం సమర్పిస్తున్న డీలర్లు

ఎల్లారెడ్డి/లింగంపేట,ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడు నాగం సురేందర్ ఆధ్వర్యంలో ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కమిషన్ అందించాలని సోమవారం ఎల్లారెడ్డి ఆర్‌డిఓ పార్థసింహారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : మండలాధ్యక్షులు మాసుల ఆంజనేయులు ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు.ఇందులో కార్యదర్శి నరహరి, క్యాషియర్ గంగరాజు, గౌరవ అధ్యక్షులు గౌరిశెట్టి రాజు, డీలర్లు సంతోష్, శేఖర్, రాజు, మండల డీలర్లు ఉన్నారు

భిక్కనూరు : భిక్కనూరు తహసీల్దార్ సునీతకు మండల రేషన్ డీలర్లు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాటిపల్లి చంద్రం, ప్రతినిధులు మధుసూదన్‌రెడ్డి, భరత్‌కుమార్, నర్సింగ్‌రావు, జగదీశ్వర్, యాస రమేష్‌రెడ్డి, పోచయ్య, లక్ష్మీనారాయణ, పాపయ్య, భాస్కర్‌రెడ్డి, శ్రీను, మల్లేషం, తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : సదాశివనగర్ తహసీల్దార్ సత్యనారాయణకు రేషన్ డీలర్లు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

బాన్సువాడ : మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు కిరణ్ తహసీల్దార్ వరప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు జనార్ధన్‌రెడ్డి, అసద్ బిన్ మోసిన్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట : రాజంపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ జానకికి రేషన్‌డీలర్లు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో డీలర్లు ముంతాజ్, నాయిని శ్రీనివాస్, దుర్గాప్రసాద్, వీరయ్య పాల్గొన్నారు.

లింగంపేట : రేసన్ డీలర్లు తహసీల్ కార్యాలయానికి చేరుకుని తహసీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చేందుకు రాగా ఆయన తీసుకోకపోవడంతో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు చంద్రయ్య, డీలర్లు గరీబున్నీసా నయిం, రమేష్, సుధాకర్, రాజులు, ప్రభాకర్, సంగయ్య, రామలింగం, కృష్ణమూర్తిలతో పాటు మండలంలోని రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

ఉచిత లడ్డూ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

ఎల్లారెడ్డి రూరల్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలకు ఉచిత లడ్డూను పంపిణీ చేస్తున్నట్లు సోమవారం ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు చేతుల మీదుగా పోస్టర్‌ను అవిష్కరించినట్టు మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సాయిబాబా, శ్రీనివాస్, సంజీవులు, రవి, తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతుల పంపిణీ



గణపతులను చూపుతున్న వైనం

కామారెడ్డిటౌన్,ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): జిల్లా యోగభవన్‌లో సోమవారం మట్టిగణపతులను యోగాకేంద్ర నిర్వహకుడు రాంరెడ్డి, జి.నర్సింలు దంపతుల చేతుల మీదుగా పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో రఘుకుమార్, పి.అంజయ్య, రమేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డిటౌన్ : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జయప్రకాష్ నారాయణ కూడలి వద్ద కాంగ్రెస్ నాయకులు మట్టి వినాయక విగ్రహాలను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కైలాస్ లక్ష్మణ్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, కస్తూరి నరహరి, పెన్సిల్కార్ శ్రీకాంత్, కిరణ్,చందు, అభినయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల భూముల జోలికొస్తే ఊరుకునేది లేదు

● ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్

కామారెడ్డిటౌన్,ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని, గిరిజన భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదని ట్రైకార్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాటసమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు బెల్లయ్యనాయక్ అన్నారు. సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్ కాలనీలో జిల్లా స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాతండాల్లో మారాజ్యం...మేమెంతో మాకంతా వాటా కావాలనే నినాదంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.గత కేసీఆర్ ప్రభుత్వంలో 3వేలకు పైగా నూతన గిరిజన గ్రామపంచాయతీలను ఏర్పాటుచేసుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధానకార్యదర్శి కోటి అన్నయ్య, రాష్ట్ర ప్రధానకార్యదర్శి అశోక్‌నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాణాప్రతాప్, రాష్ట్ర కార్యదర్శి వినోద్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు గణేష్‌నాయక్, జిల్లా ప్రధానకార్యదర్శి బద్రునాయక్, రాష్ట్ర ఉపాధ్యాక్షుడు శ్రవణ్‌జాదవ్, రాష్ట్రప్రధానకార్యదర్శి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యూనివర్సిటీలో నైపుణ్య ఉపకారవేతన విద్య

కామారెడ్డిటౌన్,ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో నైపుణ్య ఉపకార వేతన ఆధారిత విద్యను అందిస్తున్నామని విశ్వవిద్యాలయ జాయింట్ డైరెక్టర్ ఈ.రాజేందర్‌రెడ్డి తెలిపారు.సోమవారం ప్రభుత్వ డిగ్రీకళాశాల వద్ద అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయ అడ్మిషన్ల ప్రక్రియ ఈనెల 30 వరకు ఉందని తెలిపారు.గిరిజన తెగల్లోని చెంచు, కోయ, ప్రాచిన తెగలకు,శారీరక వికలాంగులకు ఉచిత విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ విజయ్‌కుమార్,వైస్ ప్రిన్సిపల్ కిష్టయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ సునిల్,కళాశా అధ్యాపకులు రాజ్‌గంబీర్, చంద్రశేఖర్, శ్రీనివాస్,కార్యాలయ బాధ్యుడు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్ట్ ఎంప్లాయిస్ నూతన కార్యవర్గం ఎన్నిక

దోమకొండ, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): మండల రిటైర్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి అర్జున్‌రావు సమక్షంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెంకయ్య, అసోసియేట్ అధ్యక్షుడిగా జనార్దన్, ఉపాధ్యక్షులుగా మాధవరెడ్డి, చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.రాజయ్య, కోశాధికారిగా బి.రాజయ్య, సహాయ కార్యదర్శిగా జలపతిరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా యాదగిరి, పబ్లిసిటీ కార్యదర్శిగా పబ్బ యాదగిరి, జిల్లా కౌన్సిలర్‌గా మెయిన్, రాష్ట్ర కౌన్సిలర్‌గా ఇంద్రసేనారెడ్డి ఎన్నికయ్యారు.

పరుగు పందెంలో సత్తాచాటిన విద్యార్థులు

పాల్వంచ, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లాకేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో సోమవారం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరుగు పందెం పోటీల్లో పాల్వంచ పాఠశాల విద్యార్థులు పరమేష్, దినేష్, మౌనిక, వర్దిని పతకాలను సాధించినట్లు పీడీ అతీకుల్లా తెలిపారు.

డెంగీ వచ్చిన గ్రామాల్లో సర్వే

భిక్కనూరు, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని కంచర్ల, ఇసన్నపల్లి గ్రామాల్లో డెంగీ కేసులు నమోదు కాగా సోమవారంప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, ఆశాలు జ్వర సర్వే, లార్వా సర్వే నిర్వహించారు. మండల వైద్యాధికారిణి యేమిమా, ఎంఎల్‌హెచ్‌పీ పూజా ఆయాగ్రామాల్లో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఈవో వెంకటరమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నర్సింగ్ కళాశాలలో మహాసుదర్శన యాగం

● పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న పోచారం

బాన్సువాడటౌన్, ఆగష్టు 25 (ఆంధ్రజ్యోతి) : త్వరలో ప్రారంభం కానున్న బాన్సువాడ నర్సింగ్ కళాశాలలో సోమవారం వేద పండితులు మహాసుదర్శన యాగం నిర్వహించారు. ఈ యాగంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాల్‌రాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింగ్ కళాశాలను విద్యార్థులు పూర్తి తరహాలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాన్సువాడ నియోజకవర్గాన్ని అభివృద్ధితో పాటు ఎడ్యుకేషన్ హబ్‌గా మారనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది , తదితరులున్నారు.

ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన వేణుమాధవ్



వేణు మాధవ్‌కు శాలువా కప్పి సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

రామారెడ్డి, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): రామారెడ్డి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా సిద్దిపేట జిల్లాకు చెందిన వేణుమాధవ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయుడికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పిఈటి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గణపతి ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి

మద్నూర్, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) : నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు పోలీసుల అనుమతి తప్పనిసరిగా పొందాలని మద్నూర్ ఎస్సై విజయ కొండ సూచించారు. సోమవారం డోంగ్లి తహసీల్దార్ కార్యాలయంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఆర్ ఐ సాయిబాబా, నాయకులు శశాంక్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీలు

రామారెడ్డి, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని కన్నాపూర్ చౌరస్తా, గొల్లపల్లి గ్రామ స్టేజి వద్ద ముమ్మరంగా వాహనాలను తనిఖీలను ఎస్సై లావణ్య నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు అతివేగంగా వెళ్లకుండా నిబంధన ప్రకారం వాహనాలు నడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై రాము, కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సాధు సంత్ మహారాజ్ జిల్లా కమిటీ ఎన్నిక

రామారెడ్డి, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా శ్రీ సాదు సంత్ మహారాజ్ కమిటీని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు నారాయణ మహారాజు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా సలావత్ రాజు మహారాజు, ఉపాధ్యక్షులుగా గంగారాం మహారాజ్, ప్రధాన కార్యదర్శిగా రామావత్ సేవ్య మహారాజ్, కోశాధికారిగా బానోత్ గోపి మహారాజ్, ప్రచార కార్యదర్శిగా బానోత్ రాజు మహారాజు, కార్యదర్శిగా నూనవత్ బాప్ సింగ్ మహారాజ్, సలహాదారులు, సభ్యులుగా రెడ్యా మహారాజ్, పూల్యా మహారాజ్, ధనరాజ్ మహారాజ్, సక్రు మహారాజ్, బలరాం మహారాజ్, రవి మహారాజులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు చరణ్ మహారాజ్, చందర్ మహారాజులు, లంబాడ హక్కుల సమితి జిల్లా అధ్యక్షులు గణేష్ నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాలను సందర్శించిన ఆర్డీవో

ఎల్లారెడ్డి, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి సోమవారం పరిశీలించారు. అనంతరం కిచెన్ షెడ్‌ను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని ప్రిన్సిపాల్ నాగేశ్వరరావుకు సూచించారు.

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

బాన్సువాడటౌన్ ఆగష్టు 25 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ యాజమాన్యం విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన 2017 పేస్కేలు ఏరియర్స్ చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో శంకర్, మహమూద్, ఫరీద్, పండరి, గంగారాం తదితరులున్నారు.

సొంతగూటికి చేరుకున్న నాయకులు

బాన్సువాడ రూరల్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండలంలోని సోమేశ్వర్ గ్రామానికి చెందిన రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు దుద్దాల అంజిరెడ్డి, మొగులయ్య, రాజు, హన్మండ్లు సోమవారం బీఆర్ఎస్ వర్కింట్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని, రానున్న ఎన్నికల్లో బీఆర్ ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, మోచి గణేష్, బోడ చందర్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఎల్లారెడ్డి రూరల్, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ రంగ కార్మికులు ఎదుర్కోంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆసంఘం అధ్యక్షులు కురుమ సాయిబాబా అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అసిస్టెంట్ లేబర్ కమీషనర్‌కు వినతి ప్రతం అందించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బ్రహ్మారెడ్డి, సాయన్న, సంజీవులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి

● బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి



సమావేశంలో మాట్లాడుతున్న బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి

బాన్సువాడటౌన్, ఆగష్టు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి ప్రజలకు సూచించారు. సోమవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు భద్రతా ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎస్పీ విఠల్‌రెడ్డి, సీఐ అశోక్, తహసీల్దార్ వరప్రసాద్, కమీషనర్ శ్రీహరిరాజు తదితరులున్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన మాజీ రైతుసమన్వయ సమితి అధ్యక్షుడు



కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన అంజిరెడ్డి తదితరులు

బాన్సువాడటౌన్, ఆగష్టు 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లా మాజీ రైతు సమన్వయసమితి అధ్యక్షుడు దుద్దాల అంజిరెడ్డి సోమవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కేటీఆర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రధాన అనుచరుడిగా పేరున్న దుద్దాల అంజిరెడ్డి పార్టీ మారడంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలాంటి ప్రభావం పడనుందోనని చర్చలు జోరుగా కొనసాగుతున్నాయి.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి, బోడ రాంచందర్, మోచి గణేష్, కృష్ణ, జుబేర్, గంగాధర్ తదితరులున్నారు.

సంగెంలో మెగా హెల్త్ క్యాంప్



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు

నసురుల్లాబాద్, ఆగష్టు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సంగం గ్రామంలో సోమవారం కోనేరు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బాన్సువాడ బిజెపి నాయకులు ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ సహకారంతో మెగా హెల్త్‌క్యాంప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు, మండల మాజీ ఎంపీపీ విట్టల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడి కవర్ హాస్పిటల్ నిజామాబాద్ వారి పర్యవేక్షణలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మెడి కవర్ హాస్పిటల్ సిబ్బంది వివిధ రకాల వ్యాధులతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు, వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, అరిగి నారాయణ, పెరిక రాములు, గుడిసెల యాదగిరి గౌడ్, అనుసూరి శ్రీనివాస్, మహేష్, శేఖర్, ఉల్లంగ గోపి, పరువయ్య, కొప్పుల సాయిలు, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, వినోద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మట్టి వినాయకులను తయారు చేసిన విద్యార్థులు

బాన్సువాడటౌన్ , ఆగష్టు 25 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని కొనబాన్సువాడ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమలను తయారు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే పర్యావరణంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు , పురుషోత్తం , రాఘవేంద్ర , కృష్ణ , చంద్రమోహన్ , వేణు , గోపాల్ , సుధా , వసంత్ తదితరులున్నారు.

బస్టాండ్ నిర్మించాలని వినతి



వినతిపత్రం బీజేపీ నాయకులు

బాన్సువాడటౌన్ , ఆగష్టు 25 (ఆంధ్రజ్యోతి) : బాన్సువాడ బస్టాండ్ శిథిలావస్థకు చేరుకోవండంతో కొత్త బస్టాండ్ నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సోమవారం బీజేపీ నాయకులు ఆర్టీసీ డిపో మేనేజర్ సరితాదేవికి వినతిపత్రం అందజేశారు. అనంతరం బీజేపీ నాయకులు మాట్లాడుతూ బాన్సువాడ ఆర్టీసీ బస్టాండ్‌కు రద్దీ ఎక్కువ కావడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు కోనాల గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, ఉమేశ్, చీకట్ల రాజు, మహేశ్, భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

పోచారం ప్రాజెక్టు వద్ద ప్రత్యేక పూజలు



పోచారం ప్రాజెక్టు వద్ద గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

నాగిరెడ్డిపేట, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): పోచారం ప్రాజెక్టు వద్ద గంగమ్మ తల్లికి సోమవారం మండల మాజీ జడ్పీటీసి మనోహర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు భారీగా కురిసి పోచారం ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండినందున జడ్పీటీసి మనోహర్ రెడ్డి ప్రాజెక్టు వద్ద గంగమ్మ తల్లికి 101 కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేసి తమ మొక్కును తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి మనోహర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య, నాయకులు దుర్గారెడ్డి, రాజిరెడ్డి, హన్మంత్ రెడ్డి, మోతే శ్రీనివాస్, యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, వంశీ కృష్ణ గౌడ్, లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

కామారెడ్డి

ప్రియ 70- వార్-2
ప్రియ 35- మహావతర్ నరసింహ
దర్శన్-పరదా,బన్ బటర్ జామ్

బాన్సువాడ

మహేశ్వరి	వార్ 2
వెంకటేశ్వర	కూలీ

చికెన్ ధరలు

రకం	సుగుణ	వెన్‌కాబ్
లైవ్	రూ.140	రూ.150
స్కిన్	రూ.160	రూ.170
స్కిన్‌లెస్	రూ. 200	రూ.210